వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 02, మార్చి 2024 | 16 పేజీలు

# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఉచిత కరెంటు జీరో బిల్లును ప్రారంభోత్సవం

- దేవాదాయశాఖ మంత్రి కొండ సురేఖ


16లో...

**కలెక్టరేట్(మట్టేవాడ), ప్రభాతవార్త :**
తెలంగాణరాష్ట్రంలో ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళ్తామని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో దశలవారీగా ఒక్కొక్కటి అమలుచేస్తూ ముందుకు సాగుతుంది. అందులో భాగంగానే కాంగ్రెస్‌పార్టీ అధినేత

- ప్రాజెక్టులపైన కాంగ్రెస్ దుష్ట రాజకీయం చేస్తుంది
- కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే వెంటనే రిపేర్లు మొదలేట్టాలి..
- కాంగ్రెస్ కపటబుద్ధిని తెలిపేందుకే మేడిగడ్డ సందర్శన
- ప్రాజెక్టులు వర్షాకాలంలో కొట్టుకపోవాలని చూస్తుందా..?
- బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నాయకులతో మేడిగడ్డ, అన్నారం బ్యారేజ్‌ల సందర్శన
- ఏడారిగా మార్చేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు

# ప్రాజెక్టులను కూల్చేందుకే...
# కాంగ్రెస్ కుట్ర

2లో..



**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి**
బిఆర్ఎస్ కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టులను కూల్చేందుకే కాంగ్రెస్ కుట్రపనున్నతుందని మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటిఆర్ ఆరోపించారు. శుక్రవారం హైదరాబాద్ తెలంగాణ భవన్ నుంచి బిఆర్ఎస్ శ్రేణులు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం లోని మేడిగడ్డ, అన్నారం బ్యారేజ్‌ల సందర్శనకు బయలుదేరి వచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికే కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు రావడం జరిగిందన్నారు. రైతులతో ప్రయోజనాలను కాంగ్రెస్ చేయడం లేదని రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమని దుష్ట రాజకీయాలు చేయడం తగదని అన్నారు. ప్రజల గొంతులెండి పోతున్నా, ప్రజలు నీటి కోసం గోస పడకుండా, పంటలు ఎండిపోకుండా చూసుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష్య సాధింపుగా బిఆర్ఎస్‌పై పోరాటం చేస్తుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మూడు...





## జంక్షన్‌లు, పార్కుల అభివృద్ధికి ప్రతిపాదనలు...
# సిద్ధం.. చేయండి

వివరాలు 16లో..

-కలెక్టర్, బల్దియా ఇన్‌చార్జి కమిషనర్ ప్రావీణ్య

**వరంగల్ మున్సిపాలిటీ, ప్రభాతవార్త :**
జంక్షన్‌లు, పార్కుల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని వరంగల్‌జిల్లా కలెక్టర్, బల్దియా ఇన్‌చార్జి కమిషనర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం వరంగల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో బల్దియా, కుడా ఇంజనీరింగ్ అధికారులతో

9పేజీలో

## తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల...
# వేళ



- కాళేశ్వరం చుట్టూ రాజకీయం
- బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్
- పోటాపోటీ సందర్శనలు



**ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:**
లోకసభ ఎన్నికల వేళ తెలంగాణ రాష్ట్రంలో కాళేశ్వరం ప్రాజెక్టు చుట్టూ రాజకీయం తిరుగుతుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ సీఎం కేసీఆర్ కాళేశ్వర ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్మిస్తూన్నామని గొప్పలు చెప్పినప్పటికీ గత అసెంబ్లీ ఎన్నికల వేళ మేడిగడ్డ కుంగిపోవడం, అన్నారం బ్యారెజ్ వద్ద భుంగలు పడడం తెలిసిందే. గతంలో ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ కాంట్రాక్టు కమీషన్ల కోసమే ప్రాజెక్టును నిర్మిస్తున్నారని లక్ష కోట్లను దోచుకున్నారని ప్రస్తుత

## తల్లుల దీవెనలు మేడారంకు...
# కోట్ల కానుకలు

2వ పేజీలో



- -కోట్లాది మంది భక్తుల కానుకలతో నిండిన హుండీలు
- -ఒక రౌండ్‌లోనే 134 హుండీలకు రూ.3.5 కోట్లు ఆదాయం
- -రెండవ రౌండ్ కొనసాగుతున్న కానుకల లెక్కింపు
- -మేడారంలో మొత్తం 516 హుండీలు ఏర్పాటు
- -ఇంకా నాలుగు రౌండ్లు లెక్కించాల్సి ఉంది
- -ఈవో రాజేందర్ ఆధ్వర్యంలో కౌటింగ్ నిర్వహణ

**మేడారం, ప్రభాతవార్త :**
హుండీలలో వేసిన కానుకలు ఈ సారి మహా జాతరలో సంచలనంగా మారాయి. ఆ తల్లుల దీవెనలు మేడారానికి కోట్ల రూపంలో కానుకలు సమ కూరుతున్నాయి. ఈ సారి మాఘ శుద్ధ పౌర్ణమిని పురస్క

# ప్రాజెక్టులను కూల్చేందుకే కాంగ్రెస్ కుట్ర

మొదటి పేజీ తరువాయి :

బ్యారేజ్లకు, 15రిజార్వాయర్లకు, 21 పంపింగ్ స్టేషన్లు, 1600కిలో మీటర్ల ప్రవాహ కాల్వలు, 270కిలో మీటర్ల సొరంగ మార్గాలు ఉన్నట్లు చెప్పుకొచ్చారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం తమ బాధ్యతగా మరిచి వ్యవహరిస్తోందని కేటీఆర్ ఆరోపణలు చేసుకొచ్చారు. మరమ్మతులు చేసి పంటలకు నీరందించాల్సిన కాంగ్రెస్ సర్కార్ ఏదారిని చేసే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ మరోమారు రైతులను గోసపెట్టేందుకే చవి చూస్తోందని అన్నారు. తప్పు ఏమాత్రం జరిగినా బాధ్యులపై చర్యలు చేపట్టేలా చూడాలే కానీ ఆకోపాన్ని రైతులపై ఏమాత్రం చూపొద్దని అన్నారు. ఎండిపోతున్న పంటలను పార్టీ నాయకత్వం వహించాలని హితవు పలికారు. ప్రజాధనంతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వ కుట్రలను



బట్టబయలు చేస్తామని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే బ్యారేజ్‌కి మరమ్మతులు చేసి రైతులను ఆదుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ కపట బుద్ధిని ప్రదర్శించేందుకు ప్రాజెక్టును సందర్శించడం జరిగిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. మేడిగడ్డ బ్యారేజ్ లోపలకి ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,





ముఖ్యనేతలను పోలీసులు అనుమతించగా కానీ కార్యకర్తలు వెళ్లకుండా పోలీసులు అడ్డుకోగా మాటమంతీ పెరిగిపోయింది. దీంతో అనుమతించాలంటూ బిఆర్ఎస్ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. దీంతో బిఆర్ఎస్ కార్యకర్తలకు, పోలీసుల మధ్య తోపులాట జరిగింది. కాంగ్రెస్



నాయకులకు ప్రాజెక్టులపై కనీస అవగాహన లేదని కేటీఆర్ అన్నారు. కేవలం రాజకీయ లబ్దికోసం మాత్రమే బిఆర్ఎస్‌పై రాజకీయంగా కాంగ్రెస్ బిఆర్ఎస్‌పై అసత్య ఆరోపణలు చేస్తుందన్నారు. ఫిల్లర్లు కుంగటం వంటి చిన్న ఘటనలు జరిగితే మరమ్మతులు చేయకుండా రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. రానున్న ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ప్రజలు తిప్పకొట్టి బిఆర్ఎస్‌కు తిరిగి బ్రహ్మరథం పడుతారని అన్నారు. వారివెంట జడ్పీ ఛైర్మన్ పుట్ట మధూకర్, హరీష్ రావు, కడియం శ్రీహరి, మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తల్లుల దీవెనలు.. మేడారంకు కోట్ల కానుకలు

మొదటి పేజీ తరువాయి :

రించుకుని ఫిబ్రవరి 21, 22, 23, 24 తేదీలలో పూజారులు తేదీలను నిర్వహించారు. సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు



పండుగను నిర్వహించారు. కోట్లాది మంది భక్తులు రావడం ఆ తల్లుల మహిమలేనని అంటున్నారు. కోటిన్నరకు పైగా వస్తారని అంచనా వేశారు. కానీ అధికారులు, ప్రజాప్రతినిధుల అంచనాలను తలకిందుల చేసి అంతకు మించిన భక్తజనం హాజరయ్యారు. కానుకలు మాత్రం కోట్లలోనే వెలువడుతున్నాయి. నిండు గద్దెలపై కాకుండా గద్దెల చుట్టూ ప్రాంగణంలో ఇనుపడబ్బాలను ఏర్పాటు చేశారు. ఇవే కాకుండా గుడ్డతో చేసిన బస్తాలను గద్దెల ప్రాంగణంలో కట్టించారు. నలుగురు దేవతల ప్రాంగణంలో 516 హుండీలను పెట్టగా మహాజాతర అనంతరం హన్మకొండలోని టీటీడీ కళ్యాణ మండపానికి తరలించిన హుండీలను ఈ నెల 29న లెక్కించారు. పటిష్ట పోలీసు బందోబస్తు ఉంచారు. ఈవో రాజేందర్, పూజార్ల సంఘం అధ్యక్షుడు జగ్గారావు ఆధ్వర్యంలో హుండీల మొదటిరౌండ్‌ను, 134 హుండీలలో లెక్కించగా రూ.3.5కోట్ల కానుకలు వచ్చాయని వెల్లడించారు. ఇంకా రెండవ రౌండ్ కొనసాగుతుంది. ఈ విషయం రాష్ట్రంలోనే సంచలనం కలిగిస్తుంది. గతంలో మునుపెన్నడూ లేని విదంగా మొదటి రౌండ్‌కు భారీ మొత్తంలో రావడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇంకా నాలుగు రౌండ్లు కానుకలను లెక్కించాల్సి ఉంది. భక్తులు ప్రతీరోజు రావడం నేరుగా గద్దెల వద్దకు వెళ్లి దర్శనం చేసుకుని కానుకలు వేసి వెళ్తున్నారు. వీళ్ళేకాకుండా బస్సుల్లో వచ్చిన వాళ్ళు అధికంగా ఉన్నారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం వల్లనే భక్తుల సంఖ్య పెరిగిందని అంచనాలు వేస్తున్నారు. గతంలో కాకుండా ఈ సారి ఆదాయం పెరగడం మహిళా భక్తుల వల్లనే అయ్యిందని అంటున్నారు. మిగతా హుండీలలో ఇంకెంత భారీ మొత్తంలో ఉండవచ్చునని అంటున్నారు.

**-అడవుల్లో విడిది చేసింది ఇంకెందరో**

ప్రైవేటు వాహనాలలో వచ్చిన లక్షలాది మంది భక్తులు అడవిలో నిలువుకున్నారు. వాళ్ళంతా లోపలికి వెళ్లకుండా చెట్లకిందనే ఆగిపోయారు. వాళ్ళ వాహనాలను పోలసులకు లోపలికి రానివ్వలేదు. దీంతో చెట్ల కిందనే భోజనాలు చేసి వెళ్ళారు. వాళ్ళు వేయాల్సిన కానుకలు వేయకుండా వెళ్ళిపోయారు. పోలీసులు అటకాయించిన మూలంగా భయపడిన భక్తులు వాహనాలు ఎక్కడివి అక్కడే ఆణిగిపోయాయి. దీంతో కానుకలు ఇంకా పెద్ద మొత్తంగా పడాల్సి ఉంది. ఈ సారి పెరిగే విధంగా అంచనాలు ఉన్నాయి.

**-భక్తులను వదిలితేనే కానుకలు మరింత పెరిగే అవకాశం**

దైవ దర్శనానికి వచ్చిన భక్తులను లోపలికి వెళ్ళేందుకు వదిలితేనే కానుకలు మరింత పెరిగే అవకాశం లేకపోలేదు. గద్దెల ముందట క్యూలైన్ల ద్వారా పంపించడం ప్రధాన గేటు తీసి పంపించాల్సి ఉంది. అక్కడక్కడ బాగా వచ్చే భక్తుల తొక్కిసలాటను తగ్గించాలని పోలీసు అధికారులను కోరారు. కానీ పోలీసు అధికారులు, సిబ్బంది ప్రభుత్వ ఆదేశాలను కానీ, జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలను కానీ పట్టించుకోకుండా తోసుకొచ్చారని, కానీ పోలీసు కుటుంబాలు, వాళ్ళ బంధువులకే పరిమితం అయ్యి ప్రాధాన్యం కల్పించారనే విమర్శలు ఉన్నాయి. సామాన్యులు వెళ్ళే విధంగా భక్తులను క్యూలైన్లకు పంపించాల్సి ఉంది. గద్దెపై కూడా కాపలా ఉన్న అధికారులు సిబ్బంది కూడా గద్దెలపైకి రానివ్వకపోవడం బయటనుండే దర్శనం జరిగింది.



## మతాలను రెచ్చకొట్టి ఓట్లు అడగడం రాజకీయ లక్షణం కాదు

**-ప్రజా సంకల్ప యాత్ర ఫెయిల్**

**-ఇచ్చిన హామీలు నెరవేర్చని బండి సంజయ్**

**-సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి**

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతి మాట్లాడుతూ.. ప్రజా సంకల్ప యాత్రను చేపట్టి ప్రజలను మోసం చేయడమేనని, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మొదలగు మండలాలకు బండి సంజయ్ చేసింది ఏమీ లేదని, కేంద్రంలో బీజేపీ పార్టీ ఇచ్చిన హామీ రెండు కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయి. భారతదేశం అతిపెద్ద లౌకిక రాజ్యం అని, మతాలను రెచ్చగొట్టి ఒట్లడగడం సిగ్గు చేటని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతి ఈ సందర్భంగా అన్నారు. కేంద్ర ప్రభుత్వం స్వతంత్రం వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలను జాతీయం చేసి ప్రజల సంక్షేమ కోసం కృషి చేసే వాటిని, ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం గుజరాత్ వ్యాపారులకు ఈ దేశ సంపదని దోచిపెడుతూ లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ దేశ ఆర్థిక వ్యవస్థ రోజురోజుకు దిగదారుస్తూ, వ్యవసాయం సంక్షేమంలో కొట్టుమిట్లాడుతున్న కూడా రైతాంగని ఇబ్బంది పెట్టి వేలాది మంది రైతులు ఢిల్లీ నగరంలో సంవత్సరం పాటు నిరసన తెలిపిన మోడీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గు చేటని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి రాములు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్, నాయకులు శనిగరపు రాజ్‌కుమార్, నిమ్మల మనోహర్, తండ మొండయ్య, గడ్డం రాజనర్సు, అంబాల పట్న స్వామి, బాడిషా ఐలయ్య తదితర సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## కేడీసీలో జాతీయ సదస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

ప్రభాతవార్త-బాలసముద్రం:

కాకతీయ ప్రభుత్వ కళాశాల హనుమకొండలో ఫిన్ టెక్ ది ఇంక్లూజివ్ స్ట్రాటజీ ఫర్ ఫైనాన్షియల్ ఇంక్లూజన్ అనే అంశంపై వాణిజ్య శాస్త్ర విభాగం వారు నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సుకు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి సదస్సును ప్రారంభించారు.ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో ఆర్థిక అక్షరాస్యతపై పాఠ్యాంశాలు రూపొందించి నేర్పడం ద్వారా భవిష్యత్ తరాలు ఆర్థిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సురక్షితంగా మరియు సులభంగా ఉపయోగించుకోవచ్చునని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కళాశాల కోసం సుమారు 10లక్షల విలువ గల స్టూడెంట్ డెస్కులను అందజేయనున్నట్లు వారు తెలియజేశారు.కేడీసీ కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కళాశాల పూర్వ విద్యార్థిగా కళాశాల అభివృద్ధికి నిత్యం అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.అనంతరం కాకతీయ విశ్వ విద్యాలయం వాణిజ్య శాస్త్ర ఆచార్యులు డాక్టర్ రాజేందర్ సదస్సును ఉద్దేశించి మొదటి రోజు కీలక ఉపన్యాసం చేశారు.ఈ సందర్భంగా వీరు ఆర్థిక అక్షరాస్యత ఆచరణలు, డిజిటల్ ఫైనాన్స్, ఆర్థిక సాంకేతిక పరిజ్ఞానంలో సవాళ్లు, సాంకేతిక పరిజ్ఞానము మరియు ఆర్థిక అక్షరాస్యతకు సంబంధించిన రూపొందించ వలసిన పాఠ్యాంశాలు అందరికీ ఆర్థిక అక్షరాస్యతను అందించే మార్గాలు మొదలగు అంశాలపై విస్తృత ఉపన్యాసం చేశారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సు ప్రారంభ సమావేశంలో విశ్రాంత అధ్యాపకులు సోమిరెడ్డి, భాస్కర రావు, కళాశాల అధ్యాపకులు డాక్టర్ మల్లయ్య, డాక్టర్ రమేష్, వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ వినోదర్ రావు, సదస్సు నిర్వాహకులు లింగారెడ్డి, పావని, సుజాత, యూస్నీ రాణి, రాజీరు, నవీన్, స్వర్ణలత, సునీత రాణి, బాల చందర్ విద్యార్థులు పాల్గొన్నారు.



# బాలికల విద్యకు బాటలు వేసిన మహనీయురాలు పూలే



**నర్సింహులపేట, మార్చి 1, (ప్రభాతవార్త)**

బాలికల విద్యకు బాటలు వేసిన మహనీయురాలు సావిత్రీబాయి పూలే అని,పూలే స్ఫూర్తితో విద్యారంగ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింతల విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఈ నెల 10న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న సావిత్రీబాయి పూలే విగ్రహావిష్కరణ కార్యక్రమంలో బాగంగా మహిళా సదస్సుకు సంబందించిన కరపత్రాలను ఆవిష్కరించారు.అనంతరం పూలే సంస్కరణల గురించి క్లుప్తంగా మాట్లాడిన అనంతరం మహిళా సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండలశాఖ అధ్యక్షులు వేణుగోపాల్,ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్,జిల్లా నాయకులు వెంకటరాం నర్సయ్య,శేఖర్,పద్మావతి,లింగరాజు,వర కుమార్,డా నియల్,జనిత,స ుజాత,నరేందర్,వెంకట్రాం,కృష్ణ,సంధ్య,సునిత,రాజు,కుమారస్వామి తదితరులుపాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణధానంతో సమానం



**తొర్రూరు,మార్చి 01,(ప్రభాతవార్త)**

రక్తదానం ప్రాణదానంతో సమానమని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సి రెడ్డి అన్నారు.మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆమె శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురు రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో రక్తం అందక ఎంతో మంది మృతి చెందుతున్నారన్నారు.ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ మూడు నెలలకు ఒక్కసారి రక్తదానం చేయాలని కోరారు.ఈ రక్తదాన శిబిరంలో 40 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు చెప్పారు.రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సిరికొండ విక్రమ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.కార్య క్రమంలో కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి మండల,పట్టణ,సోమ రాజశేఖర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్ యాదవ్,సంస్థ ప్రతినిధులు పూర్ణాచారి , రెడ్డి,రాజు,ప్రవీణ్,ప్రకాష్,ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి డాక్టర్ హితేష్,వైద్య సిబ్బంది వెంకన్న,ఆం ుణ,వన జ,నౌసీ న్,మ రియు,రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అనుమాండ్ల

**తొర్రూరు,మార్చి 01,(ప్రభాతవార్త)**

తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్ మెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అనుమాండ్ల దేవేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు సాదుల మధుసూదన్ తెలిపారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ దేవేందర్ రెడ్డి మహబూబాద్ జిల్లాకు ట్రస్మాకు చేస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర కమిటీలో తీసుకోవడం జరిగిందని తెలిపారు.ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ నన్ను గుర్తించి ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రైవేట్ పాఠశాలలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని అన్నారు.నా వెన్నంటే ఉంటున్న తొర్రూరు పాఠశాలల కరస్పాండెంట్ మిత్రులందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఇదే సమావేశంలో అడ్వైజర్ గాశంభారెడ్డిని జాయింట్ సెక్రటరీగా వెంకటరెడ్డిని కార్యవర్గ సభ్యుడిగా ఖలీద్ పాషాను ఎన్ను కోవడం జరిగిందని తెలియ ు జేశారు.నా ఎన్నికకు సహ చిన జిల్లా అధ్యక్షుడు ముత్తినేని జయ ప్రకాష్,కార్యదర్శి చిర్ర యాకాంతం గౌడ్ కార్యదర్శి అప్పారావు జిల్లా కార్యవర్గ సభ్యులకు దేవేందర్ రెడ ఇద కృతజ్ఞతలు



# మార్కెట్ చైర్మెన్ పదవి ఎస్సీలకే కేటాయించాలి



**ఇనుగుర్తి, మార్చి 1, (ప్రభాతవార్త)**

కేసముద్రం మార్కెట్ చైర్మెన్ పదవి ఎస్సీలకే కేటాయించాలని మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుజ్జునూరి బాబురావు స్థానిక ఎమ్మెల్యే మురళీనాయక్‌కు మహబూబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తాను 1988నుండి కాంగ్రేస్ పార్టీలో ఉంటూ అహోర్నిశలు కృషిచేసి,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్న సమయంలో విద్యుత్ ఉద్యమంలో కేసులపాలు అయ్యామన్నారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సమయంలో పార్టీకి వెన్నంటి ఉండి తెలంగాణ వచ్చాక 10సంవత్సరాల నుండి పార్టీకోసం పనిచేస్తూ ఎవ్వరెన్ని అశలు చూపిన పార్టీకోసం విశ్వసనీయంగా పనిచేస్తున్న తనను ఇప్పటికైనా గుర్తించి కేసముద్రం మార్కెట్ చైర్మెన్ పదవి ఎస్సీలకే కేటాయించాలని విన్నవించుకున్నట్లు తెలిపారు.

# సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రికి పాలాభిషేకం

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 1 (ప్రభాతవార్త :**

కేయూ పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని ఐదవ రోజు యూనివర్సిటీ పరిపాలన భవనం ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పార్ట్ టైం అధ్యాపకులు పాలాభిషేకం చేశారు. పార్ట్‌టైం అధ్యాపకుల డిమాండ్లు అర్హత కలిగిన పార్ట్‌టైం అధ్యాపకులను కాంట్రాక్టర్ అధ్యాపకులుగా క్రమబద్ధీకరించాలని,పార్ట్‌టైం అధ్యాపకుల పీరియడ్ రెమ్యునరేషన్ రూ.700 నుంచి రూ.1000 పెంచాలని ధర్నా నిర్వహించారు. గత పదిహేను సంవత్సరాలుగా ప్రతినెలా జీతంలేకున్నా ఉన్నత విద్యను బోధిస్తూ విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషిచేస్తున్న పార్ట్‌టైం అధ్యాపకుల పట్ల నిర్లక్ష్యం వహించడం శోచనీయం అని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా విశ్వవిద్యాలయ అధికారులు, ప్రభుత్వం స్పందించి తమ సమస్యలపట్ల సానుకూలంగా స్పందించాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పార్ట్‌టైం అధ్యాపకుల అధ్యక్షుడు డాక్టర్ వై.రాంబాబు, డాక్టర్ దేవోజీనాయక్, జనరల్ సెక్రటరీ డాక్టర్ నరేందర్‌నాయక్, డాక్టర్ ఇ.రమేష్, డాక్టర్ భాగ్యమ్మ, డాక్టర్ నవీన్, డాక్టర్ లక్ష్మీనారాయణ, డా.మాధవి, డా.రమాదేవి, డా.నవీన్, డా.సదానందం, డా. నాయిని వినీతరెడ్డి, డా.భిక్షపతి, సరితజ్యోత్స్న, సంజీవ్ హరికుమార్, నవీన్, రవీందర్‌రెడ్డి, శ్రీధర్, సాయిశరణ్ పాల్గొన్నారు.



## తొర్రూరు వార్త

# ప్రేమ వివాహం సమాజానికి ఆదర్శంగా ఉండాలి

**చిన్నగూడూరు,మార్చి1,(ప్రభాతవార్త)**



ప్రేమ వివాహం సమాజానికి ఆదర్శంగా ఉండాలని బిఎస్పి జిల్లా కార్యదర్శి పరుశురాములు అన్నారు. మండలంలోని మంగోలిగూడెంకు చెందిన డెంకెల నవీన్, శ్రీలతలు ప్రేమ వివాహం చేసుకోగా శుక్రవారం వారిని ఆశీర్వదించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఎస్పి పార్టీ గెలుపు కోసం కృషిచేయాలన్నారు. ఈ సందర్భంగా బిఎస్పి మండల అధ్యక్షునిగా డెంకెల నవీన్, గ్రామపార్టీ అధ్యక్షునిగా గుగులోతు అజయ్‌నాయక్‌లను నియమించారు. ఈ కార్యక్రమంలో రమేష్, జింక సువార్త, జింక కృష్ణమూర్తి, భరత్, మహేష్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రేపటి పల్స్‌పోలియోను విజయవంతం చేయండి

**నర్సింహులపేట, మార్చి 1, (ప్రభాతవార్త)**



రేపు మార్చి 3నుండి 5వరకు నిర్వహించే పల్స్‌పోలియోను విజయవంతం చేయాలని స్థానిక పిఎచ్‌సీ వైద్యులు అన్వేష్ అన్నారు.ఈ మేరకు మండల కేంద్రంలోని ఉన్నతపాఠశాల విద్యార్థులచే పోలియో చుక్కలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం ప్రసన్న కుమారి,కృష్ణవేణి,అశాలు జ్యోతి,సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కార్యదర్శిగా నిరంజన్ బాధ్యతలు స్వీకరణ

**తొర్రూరు,మార్చి 01,(ప్రభాతవార్త)**



తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కార్యదర్శిగా ఎస్ నిరంజన్ శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు.గత కా ర్యదర్శి అనారోగ్యంతో మృతి చె ందడంతో కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ గ్రేడ్ 3 కార్యదర్శిగా పని చేస్తున్న నిరంజన్ ప్రమోషన్ పై గ్రేడ్ 2 కార్యదర్శిగా తొర్రూరు వ్య వసాయ మార్కెట్ కు వచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తానని,రైతులు వ్యాపారస్తులు సహకరించాలని ఆయన కోరారు.

# మృత కుటుంబానికి పరామర్శ

**చిన్నగూడూరు,మార్చి1,(ప్రభాతవార్త)**



మండలంలోని ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన కంచనపల్లి సా యిలు సతీమణి కంచనపల్లి వెంకటమ్మ మృతిచెందగా విష యం తెలుసుకున్న నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్ ఆమె మృతదేహానికి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎంపిటిసి భర్తపురపు ఉదయమ్మ కొమరవెల్లి, మాజీ సర్పంచ్ బీసు పూలమ్మ మల్లేష్, ఉప్పలయ్య, యాకుబ్‌రెడ్డి, సాగర్ తదితరులు ఉన్నారు.

# పిల్లలకు పోలీయో చుక్కలు పడేలా చర్యలు చేపట్టాలి

-కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య

-పిహెచ్‌సీ పరిధిలో 35బూత్‌ల ఏర్పాటు

-కాటారం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక

కాటారం, మార్చి 1, ప్రభాతవార్త

ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలీయో చుక్కలు పడేవిధంగా చర్యలు తీసుకోవాలని కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య అన్నారు. శుక్రవారం కాటారం మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో రేపు .రుగబోయే జాతీయ పల్స్ పోలీయో కార్యక్రమాల్లో బాగంగా మండల టాస్క్‌ఫోర్స్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో మార్చి 3న పల్స్ పోలీయో కార్యక్రమం ఉన్నందున అప్పుడే పుట్టిన పాప నుంచి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలీయో చుక్కలు



వేయించలని, 4, 5తేదీలలో ఇంటింటికీ తిరిగి ఎవరైనా పోలీయో చుక్కలు వేసుకొని పిల్లలకి వేపిస్తామని, కాటారం పిహెచ్‌సి పరిధిలో 35బూత్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ప్రతి శాఖ ఉద్యోగులందరూ పాల్గొనవలసిందిగా కోరారు. సమావేశంలో ఎంపిడిఒ అద్దూరి బాబు, ఎంపిఒ ఆర్.ఉపేంద్రయ్య, ఎంఈఒ దేవానాయక్, ఐసీడీఎసన సూపర్‌వైజర్ వీణా, అరుణ, మండల స్థాయి ఉన్నత ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కాటారం వార్త

## విద్యార్థులకు ఎన్నికల పట్ల అవగాహన కలిగి ఉండాలి

-మండల విద్యాధికారి దేవా నాయక్

-కాటారం ప్రభుత్వ పాఠశాలలో మాక్ పోలింగ్

కాటారం, మార్చి 1, ప్రభాతవార్త



విద్యార్థులకు ఎన్నికల పట్ల అవగాహన కలిగుతుందని మండల విద్యాధికారి దేవా నాయక్ అభిప్రాయం వ్యక్తం చేశారు. శుక్రవారం కాటారం మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు జే.ఉమారాణి అధ్యక్షతన సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయురాలు రజిత మాక్ పోలింగ్‌ను నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులే అభ్యర్థులుగా, పోలింగ్ సిబ్బందిగా, ఓటర్లుగా వ్యవహరించారు. కార్యక్రమాన్ని మండల విద్యాధికారి దేవానాయక్ పరిశీలించారు. ప్రధానోపాధ్యాయురాలు జే.ఉమారాణి, సీనియర్ ఉపాధ్యాయులు షకీల్ అహ్మద్ ఖాన్, పద్మజ, రజిత, సుజాత, కవిత, సుధాకర్, పరంసింగ్, దివాకర్, సద్గుణ, సాగర్, ఓఎస్ పాల్గొన్నారు.

## పిఏసిఎస్ వైస్ ఛైర్మన్‌పై అవిశ్వాస తీర్మాణం

-అవిశ్వాస తీర్మాణాన్ని డిసిఓ శైలజకు అందించిన డైరెక్టర్‌లు

మల్హర్‌రావు, మార్చి 1, ప్రభాతవార్త



తాడిచర్ల పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ మల్కా ప్రకాష్ రావుపై అవిశ్వాస తీర్మాణాన్ని ప్రవేశపెట్టి డైరెక్టర్‌లు శుక్రవారం జిల్లా సహకారా అధికారిణీ శైలజకు అవిశ్వాస తీర్మాణాన్ని అందజేశారు. దీంతో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ల అవిశ్వాసాలపై ఎవరూ నెగ్గుతారనే ఉత్కంఠ మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. పోటాపోటీగా అవిశ్వాసాలు పెట్టడంతో ఒక్కసారిగా రాజకీయాలపై ప్రజలు వీక్షించడం జరుగడం విశేషం. కాగా డైరెక్టర్‌లు బిఆర్ఎస్, కాంగ్రెస్ వైపునా ఎక్కువగా ఉన్నారో తెలువకుండా అంతకు చిక్కడం లేదు.

## నూతన తహశీల్దార్‌గా ప్రహ్లాద్ రాథోడ్

కాళేశ్వరం(మహదేవపూర్), మార్చి 1, ప్రభాతవార్త




జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల నూతన తహశీల్దార్‌గా శుక్రవారం ప్రహ్లాద్ రాథోడ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకముందు కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాని మండలంలో విధులు నిర్వహించిన వీరు పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బదిలీపై జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు రాగా చిట్యాల మండలం తహశీల్దార్‌గా విధులు నిర్వర్తించి బదిలీపై మహదేవపూర్‌కు వచ్చారు. ఇదివరకు ఇక్కడ విధులు నిర్వర్తించిన తహశీల్దార్ లక్ష్మీరాజయ్య బదిలీపై ములుగు జిల్లాకు వెళ్లిన విషయం విధితమే.

## ఘనంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుని జన్మదిన వేడుకలు

కాళేశ్వరం(మహదేవపూర్), మార్చి 1, ప్రభాతవార్త



మహదేవపూర్ మండలకేంద్రంలో మండల కార్యదర్శి చేకుర్తి శంకరయ్య ఆధ్వర్యంలో శుక్రవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు 61వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా దివంగత నేత, మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు విగ్రహం వద్ద కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎంపిటీసీ ఆకుతోట సుధాకర్, డిసిసి ప్రధాన కార్యదర్శి కామిడి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లేతకరి రాజబాబు, యూత్ నాయకులు నవీన్, మాజీ సర్పంచ్ కోట సమ్మయ్య, సీనియర్ నాయకులు వామన్‌రావు, రామారావు, కృష్ణమూర్తి, యూత్ టౌన్ అధ్యక్షుడు నయీమ్, యూత్ నాయకులు హరీష్, కృష్ణ మోహన్, స్వామీ, సమ్మయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లై కార్మికుల రేట్లు పెంచాలి

నర్సంపేట, మార్చి 1, ప్రభాతవార్త




సివిల్ సప్లై కార్మికుల రేట్లు పెంచాలని రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ అన్నారు. స్థానిక నర్సంపేటలో మార్చి 1 శుక్రవారం ఉదయం నర్సంపేట సివిల్ సప్లై గోదాము ప్రాంగణంలో కార్మికుల సమావేశం కొవ్వగట్టు నర్సింగం అధ్యక్షతన ఏర్పాటు చేశారు. రాష్ట్ర అధ్యక్షులు గెంపెల్లి మునీశ్వర్ మాట్లాడుతూ హమాలీ కార్మికులకు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి రేట్లు పెంచే ఆనవాయితీ గత కాలం నుంచి కొనసాగుతున్నదన్నారు. డిసెంబర్ 31 2023లో హమాలీ కార్మికులకు ఇచ్చే అగ్రిమెంట్ అయిపోయిందని అయినప్పటికీ రెండు నెలలు గడుస్తున్నా కూడా ప్రభుత్వం ఎటువంటి స్పందన లేదన్నారు. ఇప్పటికైనా పాతరేట్లపై ఉన్నటువంటి అన్ని విధాలుగా ఆర్థిక వనరుల రేట్లు పెరుగుదలను బట్టి పరిస్థితులను అనుకూలంగా అమలు రేట్లు క్వింటానుకు 200 రూపాయలు ఇవ్వాలని, గోదాముల పని చేసే ప్రతి కార్మికుడికి ఇన్సూరెన్స్ ఇప్పించాలని అర్హులైన హమాలీ కార్మికులకి పెన్షన్ సౌకర్యం కల్పించాలని, కార్మికులకు జీతం పెంచి ఇవావలని, పిఎఫ్ ఇన్సూరెన్స్ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మల్లయ్య, గొర్రె కుమారస్వామి, తిరుపతి, స్వామి, కుమార్, మహేందర్, ఆర్.సతీష్, ఎం.రవి, బి.ఐలయ్య, బి.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సంఘం భవనానికి భూమిపూజ

ఖానాపురం, మార్చి 1, ప్రభాతవార్త


ఖానాపురం మండల కేంద్రంలో మున్నూరుకాపు కుల సంఘ భవన భూమి పూజా కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగ్మోహన్‌రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు అన్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నియోజకవర్గ అభివృద్ధి నిధులతో మున్నూరుకాపు సంఘం కుల భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు యడ్ల బిక్షంరెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్‌కే.ముస్తాఫా, మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వీరమనేని సాగర్‌రావు, సీనియర్ ఆయకులు శ్యామరవ్, కందుల సాంబయ్య, కుల సంఘ అధ్యక్షుడు వీరమల్ల శ్రీనివాస్, కుల బాధ్యులు కలకోటి మురళి, వీరమల్ల కుమార్, బొమ్మెర బిక్షపతి, బొమ్మెల అశోక్, బైరి బిక్షపతిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్‌కు బిగ్ షాక్

-కాంగ్రెస్‌లో చేరిన పిఏసిఎస్ వైస్ ఛైర్మన్

మల్హర్‌రావు, మార్చి 1, ప్రభాతవార్త



మల్హర్‌రావు మండలంలో బిఆర్ఎస్‌కు బిగ్‌షాక్ తగిలినట్లయింది. తాడిచర్ల పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ మల్కా సూర్యప్రకాష్ రావు రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈమేరకు వారికి మంత్రి శ్రీధర్‌బాబు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. దీంతో కాంగ్రెస్ డైరెక్టర్ల సంఖ్యాబలం పెరిగి ఛైర్మన్‌పై అవిశ్వాసం నెగ్గే అవకాశం లేకపోలేదు.

## వాటర్ ప్యూరిఫైర్ స్పాన్సర్ చేసిన ఐత రాజిరెడ్డి

మల్హర్‌రావు, మార్చి 1, ప్రభాతవార్త

మండలంలోని వల్లెంకుంట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల మంచినీటి సౌకర్యార్థం వాటర్ ప్యూరిఫైర్‌ని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఐత రాజిరెడ్డి డోనేట్ చేశారు. కార్యక్రమంలో డిటీఎఫ్ ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు గద్దం ప్రేమ్‌కుమార్, యూత్ అధ్యక్షులు సలాది నవీన్, ఉపసర్పంచ్ వేముల శ్రీశైలం, బిఎల్ఓ లక్ష్మణ్, సాగర్‌తో పాటు నాయకులు శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# మాపై కోపం ఉంటే తీర్చుకోండి..రాష్ట్రం,రైతులపై పగ వద్దు

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ: మాపై కోపం ఉంటే తీర్చుకోండి..రాష్ట్రం,రైతులపై పగ వద్దు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.మేడిగడ్డ బరాజ్‌ను పరిశీలన సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. మేడిగడ్డ సంబంధించి 1.6 కిలోమీటర్ల బ్యారెజ్‌లో 50 మీటర్ల ప్రాంతంలో సమస్య ఉందని తెలిపారు.ఇలాంటివి గతంలో ఎప్పుడూ జరగలేదన్నట్లు మాట్లాడటం సరికాదు. కాంగ్రెస్ హయాంలో కట్టిన కడెం, గుండ్లవాగు, రెండు సార్లు కొట్టుకుపోయాయి.నాగార్జున సాగర్, శ్రీశైలంలోనూ లీకేజీలు వచ్చాయి.సాగర్, శ్రీశైలంలో వచ్చిన లీకేజీలను తాము రాజకీయం చేయలేదన్నారు.నిపుణులు సలహాలు తీసుకుని మేడిగడ్డను పునరుద్దరించాలని కొరుతున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు.మేడిగడ్డ చిన్న సమస్యను భూతద్దంలో పెట్టి పెద్దదిగా చూస్తున్నారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ నిష్పలమైందని,దీని ద్వారా రూ.లక్ష కోట్లు కొట్టుకుపోయాయని దుష్ప్రచారం చేయడం సరికాదు అన్నారు.తమపై ఏదైనా కోపం,రాజకీయ వైరం ఉంటే తీర్చుకోండి ,మేడిగడ్డను మరమ్మత్తులు చేయొచ్చని నిపుణులు చెప్పారు.అధికారులు, నిపుణులతో కమిటీ వేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం.వరదలు వచ్చేలోగా మేడిగడ్డలో దిద్దుబాటు చర్యలు చేపట్టి అన్ని సురక్షితమై స్థితికి తేవాలన్నారు.మేడిగడ్డ విషయంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలి,సాగునీరు లేక ఇప్పటికే కరీంనగర్‌తో పాటు ఇతర జిల్లాల్లోను పంటలు ఎండిపోయే పరిస్థితులు వచ్చాయి. వానాకాలం లోగా రిపేర్లు పూర్తి చేసి రైతులకు నీళ్లు ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.




## సమ్మక్క జాతరలో కర్చు ఎక్కువ ఆదాయం తక్కువ

ప్రభాతవార్త ఎల్కతుర్తి: మండలంలోని ధామేర గ్రామంలో గత వారంలో సమ్మక్క సారలమ్మ జాతర 4వ రోజులుగా వైభోవంగా జరిగిన జాతర, దామేరలో జరిగిన జాతరలో చైర్మన్ వైస్ చైర్మన్, డైరెక్టర్‌లు ఏర్పాటు చేసుకోగా ఇంతకు ముందు జరిగిన జాతరలో కర్చులు పోను రూ.41వేలు అప్పటి చైర్మన్ పాలకవర్గం చూపించగా మొన్న సమ్మక్క జాతరకు ఆదాయం రూ.1,78,000కు పైగా ఆదాయం రాగా మొత్తం ఖర్చు పోను రూ.45వేలు మిగులును చూపెట్టడం బాధాకరమని దామేర భక్తులు తెలియజేస్తున్నారు. పాలకవర్గం జమాలు తీసివేసి ఖర్చుల సంఖ్య పెరిగిందని, అలాగే మిగులు ఉన్న రూ.45వేలు చైర్మెన్ దగ్గర పాత చైర్మన్ ఉన్నట్టే కొత్త చైర్మన్ దగ్గర ఉండ్డడం గమనరర్వం. దీన్ని బట్టి చూస్తే చైర్మన్ క్యాసియర్ పదవి దృఢమైందని సమ్మక్క సారలమ్మ దీవెనలతో రాబోయే రోజుల్లో జాతర ఇంకా బాగా భక్తులు పండుగ చేసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



ప్రభాతవార్త- సుబేదారి: గ్రేటర్ వరంగల్ 61వ డివిజన్ హన్మకొండ వడ్డెపల్లి 100 ఫీట్ల రోడ్డులో లోటస్ అపార్ట్మెంట్ ఎదురుగా కోటి50లక్షల నిధులతో ఏర్పాటు చేస్తున్న డ్రైన్ అభివృద్ధి పనులకు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పర్యటించినప్పుడు ఇక్కడ డ్రైన్ లేక వరదల సమయంలో ప్రజలు నానా అవస్థలు పడుతున్నామని ఎమ్మెల్యేకి మొర వినిపించగా శాసన సభ్యునిగా ఎన్నిక కాగానే డ్రైన్ ఏర్పాటు చేస్తామని వాగ్ధానం చేశారు. అందులో భాగంగా శుక్రవారం ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాన్ని నాయిని నెరవేర్చారు. ప్రభుత్వంలో పాలకులు కేవలం హామీలకే పరిమితమయ్యారు. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏవయితే హామీలు ప్రజలకు ఇచ్చారు అవి నెరవేర్చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గజపాక రమేష్, యూత్ కాంగ్రెస్ నేషనల్ డెలిగేట్ సాగరికరావు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కుల రమాకాంత్‌రెడ్డి, మల్జి కార్పొరేటర్ ఏ.నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్‌యాదవ్, డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి సుధాకర్, అనుకోటి పున్నం మల్లారెడ్డి, కట్ట రఘుపాల్‌రెడ్డి, మండల సమ్మయ్య, మహమ్మద్ గౌస్పాషా, అభినవ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్ధిక సహాయ చెక్కును అందించిన ఎమ్మెల్యే నాయిని

ప్రభాతవార్త-సుబేదారి: కాజిపేట 47వ డివిజన్‌కు చెందిన సింగారపు పలనికుమార్ దసరా నవరాత్రి ఉత్సవాల కోసం డెకరేషన్ ఏర్పాట్లు చేస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాన్స్ ఫార్మర్ వైర్లు తాకి చనిపోయారు. ఎలక్ట్రికల్ డిపార్టుమెంట్ తరుపు నుండి బాధితునికి ఆర్ధిక సహాయం క్రింద 4.50 వేల రూపాయల చెక్కును మంజూరు చేశారు. వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి బోడగుట్టలోని బాధితుని తండ్రి సింగారపు శ్రీనివాస్‌కి చెక్కు అందజేశారు. డివిజన్ అధ్యక్షుడు షేక్ అజ్గర్, కార్పొరేటర్ సయ్యద్ విజయ, రజాలి, మాజీ కార్పొరేటర్ గుంటి కుమారస్వామి, నుంచు అశోక్, దొంగల కుమారస్వామి, సిరిల్‌లారెన్స్, మేకల ఉపేందర్, చిలువేరు భాస్కర్, బంక సంపత్‌యాదవ్, నికుంజన్, మానస, మదు, రమేష్, నాగరాజు, ఓబుల శ్రీనివాస్, బాను, బబ్లు, జెరిపోతుల వెంకటేశ్వర్లు మాతంగి వెంకటేశ్వర్లు, రాజు తదితరులు పాల్గొన్నారు.



## అమరవీరులకు ఘన నివాళులు



భీమదేవరపల్లి ప్రభాతవార్త: మాదిగ అమరవీరులకు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు ఘనంగా నివాళులర్పిం చారు. శుక్రవారం ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జ్ నాగినాళ్ళ చందర్ ఆధ్వర్యంఒల ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హుస్నాబాద్ ఇన్చార్జ్ మాట్ల వెంకటస్వామి ముఖ్యఅతిధిగా హాజరై మాదిగ అమరవీరుల చిత్రపటానికి ఘన నివాళులర్పించి అనంతరం వారు మాట్లాడుతూ.. ఎన్నో సామాజిక సమస్యల కోసం పోరాడి ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్ణందుల సురేష్, కనుక రాజ్, పిట్టపెల్లి సురేష్, మాడుగుల ప్రతాప్, వంగ రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు తీగలు తగిలి గడ్డివాము దగ్ధం



భీమదేవరపల్లి ప్రభాతవార్త: ముస్తఫా పూర్ శివారులో కరెంటు తీగలు తగిలి గడ్డివాము దగ్ధమైంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం హార్వెస్టర్ రోడ్డుపై వెళ్తుండగా కరెంటు తీగలు తగలడంతో కరెంటు తీగలు తెగి గడ్డివాంపై పడి పశుగ్రామం దగ్ధమైంది. రోడ్డుపై కరెంటు తీగలు పడడంతో కరెంటు తీగలు తప్పించబోయి ప్రయాణికులు ఉన్న ఆటో రోడ్డు కిందకు దొర్లింది. ప్రయాణికులకు స్వల్ప గాయాలు అయ్యాయి అని స్థానికులు తెలిపారు. ప్రమాదం జరగడంతో పోలీసులకు సమాచారం ఇవ్వగా ప్రమాద స్థలానికి పోలీసుల బృందం చేరుకున్నారు.

# బండి సంజయ్‌కి ఓటు అడిగే అర్హత లేదు

## -సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి



ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ: ఎంపీగా గెలిచి ఏ ఒక్క రోజు కూడా గ్రామాల,మండలాల పర్యటన చేయకుండా ప్రజల సమస్యలు పరిష్కరించని కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌కి రానున్న పార్లమెంట్ ఎన్నకల్లో ఓటు అడిగే అర్హత లేదని సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి అన్నారు.శుక్రవారం ఎల్కతుర్తి విలేకరుల సమావేశలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలో ఉన్నప్పటికీ బండి సంజయ్ కరీంగనర్‌కు చేసిన అభివృద్ధి ఏమీ లేదని అన్నారు.అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న వాటిని పరిష్కరించడంలో పూర్తిగా వైఫల్యంనకు చెందారన్నారు.సెంటిమెంట్ డైలాగ్స్‌తో దేవుని పేరుతో ప్రజలను ఎల్లకాలం బండి సంజయ్ మోసం చేయలేరని అన్నారు.హైదరాబాద్ తర్వాత పెద్ద నగరం అయిన వరంగల్ మహానగరంకు ఆనుకోని ఉన్న ఎల్కతుర్తి, భీమదేవరపల్లి, కమలాపూర్ మండలాలు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు.ఎంపీ బండి సంజయ్ కేంద్రంతో మాట్లాడి పరిశ్రమలు తీసుకురావడంలో పూర్తిగా వైఫల్యం చెందారన్నారు.గతంలో కేంద్ర ప్రభుత్వం స్వాతంత్రం వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలను జాతీయ చేసి ప్రజల సంక్షేమ కోసం కృషి చేస్తే వాటిని నేటి ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం గుజరాత్ వ్యాపారులకు ఈ దేశ సంపదని దోచిపెడుతూ లక్షల కోట్ల రూపాయల రాయితీలు ఇస్తూ దేశ ఆర్థిక వ్యవస్థను రోజురోజుకు దిగదారుస్తూ, వ్యవసాయ రంగం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న కూడా మూడు నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతాంగాన్ని ఇబ్బంది పెడితే, గత సంవత్సరం క్రితం వేలాది మంది రైతులు ఢిల్లీ నగరంలో సంవత్సరం పాటు నిరసన కార్యక్రమం కొనసాగిన కూడా నల్ల చట్టాలను తొలిగించలేదన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు రాములు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్, నాయకులు శనిగరపు రాజ్ కుమార్, నిమ్మల మనోహర్, తండ ముండయ్య, గడ్డం రాజనర్సు, అంబాల పట్న స్వామి, బాడిషా ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్ధిక సహాయ చెక్కును అందించిన ఎమ్మెల్యే

ప్రభాతవార్త-బాలసముద్రం: కరెంటు షాక్‌తో చనిపోయిన 49వ డివిజన్‌కు చెందిన మాలోతు ప్రశాంత్ కుటుంబానికి ఆర్థిక సహాయం క్రింద వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి చెక్కును అందించారు.హన్మకొండ 49వ డివిజన్‌కు చెందిన మాలోతు కరంట్ ఫాక్‌తో చనిపోవడం జరిగింది.ఎలక్ట్రికల్ డిపార్టుమెంటు తరపు నుండి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం కింద 4.50వేల రూపాయల చెక్కును హన్మకొండలోని ప్రజా భవన్‌లో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శుక్రవారం ఆ చెక్కును బాధితుని భార్య మాలోతు సునీతకి ఆ చెక్కును అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నాగపురి దయాకర్, కార్పొరేటర్లు మానస రాంప్రసాద్, జక్కుల రవీందర్ యాదవ్, రాజ మల్లారెడ్డి, కట్టా రఘుపాల్ రెడ్డి, నాగపురి కరణ్, మధుకర్, ఎస్‌కే సయీద్,బంక సరళ తదితరులు పాల్గొన్నారు.

## పాలంపేట హైస్కూల్‌లో ఘనంగా సైన్స్ డే

రామన్ ఎఫెక్ట్ కనుగొన్న శాస్త్రవేత్త సివి రామన్

విద్యార్థులు సివి రామన్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు ఎస్.వీరేందర్



వెంకటాపూర్, మార్చి 1, ప్రభాతవార్త : జడ్పీహెచ్ఎస్ పాలంపేట పాఠశాలలో నేషనల్ సైన్స్ డే ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు ఎస్. వీరెందర్ ఆధ్వర్యంలో సర్ సి.వి రామన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ శాస్త్ర సర్ సి.వి రామన్ రామన్ ఎఫెక్ట్ కనుగొని ప్రపంచానికి చాటి చెప్పాడని తెలిపారు. విద్యార్థులు సివి రామన్‌ను స్ఫూర్తిగా తీసుకొని ఎదగాలని అన్నారు. శాస్త్రవేత్తల కృషి కొనియాడడం, వైజ్ఞానిక విషయాలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు సైన్స్ క్విజ్, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు, మొక్కల, జంతువుల శాస్త్రీయ నామాలు వ్రాతలో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిత, కృష్ణమూర్తి, బాలాజీ, రవి మొదలైన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బలవన్మరణానికి పాల్పడిన హోటల్ వనక్క

లక్ష్మీదేవిపేటలో విషాదచాయలు



వెంకటాపూర్, ప్రభాతవార్త : వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో హోటల్ యజమాని హోటల్ వనమ్మ (60) పురుగుల మందు త్రాగి ఆత్మహత్యకు పాల్పడింది. ఇంట్లో ఎవరు లేని సమయంలో గురువారం పురుగుల మందు త్రాగగా అది గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను చికిత్స కోసం వరకాల ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని పంచనామా నిర్వహించి పోస్టుమార్టం చేయించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించగా అదే రోజు లక్ష్మీదేవిపేటలో అంత్యక్రియలు నిర్వహించారు.

## మృతురాలికి నివాళులర్పించిన టీపీసీసీ సభ్యులు



నెక్కొండ, మార్చి 1, ప్రభాతవార్త : మేడగొని స్వరూప రాణి ప్రథమ సంవత్సరీక కార్యక్రమం సందర్భంగా ఆమె చిత్రపటానికి టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, కాంగ్రెస్ నాయకులు కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, ఈదునూరి సాయి కృష్ణ, కొల్లి సుబ్బారెడ్డి, మెట్టు నర్సింహారెడ్డి, గుంటుపల్లి ప్రభాకర్ రావు, తాళ్లపెల్లి భాస్కర్, జన్ను రవి, ఆమె కుటుంబ సభ్యులు మేడగొని వెంకటేశ్వర్లు, విజయ్, తిలక్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి కానిస్టేబుల్ ప్రభాకర్ బియ్యం అందజేత

గణపురం, మార్చి 1, ప్రభాతవార్త : గణపురం మండలకేంద్రంలోని ఎర్రమగడ్డ ఎస్సీకాలనీకి చెందిన బొచ్చు రాజమ్మ అనారోగ్యంతో ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని హెడ్ కానిస్టేబులన మారపల్లి ప్రభాకర్ సిసిఎస్ పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 25కేజీల బియ్యాన్ని అందించారు. కార్యక్రమంలో ఆరుముళ్ల ఎల్ల స్వామి, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్, ఎండి రబ్బాని, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షుడిగా గాదం కుమార్

ఉత్తర్వులు అందజేసిన సిరికొండ బలరాం

ములుగులో బిజెపి బలోపేతానికి కృషి చేస్తా

బిజెపి మండల అధ్యక్షుడు గాదం కుమార్






ములుగు, మార్చి 1, ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ ములుగు మండల అధ్యక్షుడిగా గాదం కుమార్‌ను నియమిస్తూ బిజెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం శుక్రవారం నియామక ఉత్తర్వులను అందజేశారు. బిజెపి పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ నీతి నిజాయితీతో ఉంటూ పార్టీకి ఎంతో సేవచేసిన కుమార్‌ను నియమించడం పట్ల ఆ పార్టీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. 2017 నుండి 2019 పీరియడ్‌లో ములుగు మండల బిజెపి అధ్యక్షుడిగా పనిచేశారు. ఇటీవల ముగిసిన గ్రామ పంచాయతీ 11 వార్డు సభ్యుడిగా గాదం మాధవి కుమార్ సైతం ప్రజలకు సేవలందించారు. ఈ సందర్భంగా గాదం కుమార్ మాట్లాడుతూ ములుగు మండలంలో బిజెపి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, జిల్లా ఉపాధ్యక్షులు భూక్య జవహర్ లాల్, జిల్లా సహాయ కార్యదర్శి చల్లూరి మహేందర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు జినుకల కృష్ణారావు, జిల్లా ప్రచార కార్యదర్శి దొంతిరెడ్డి రవి రెడ్డి, జిల్లా నాయకులు అల్లె శోభన్, హేమాద్రి నాయక్, గంగిశెట్టి రాజ్ కుమార్, రాయంచు నాగరాజు, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కత్తి హరీష్, బైకాని మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పీఎంకేవై పథకంలో లబ్ది పొందే రైతులు విధిగా ఈకేవైసి చేసుకోవాలి

జిల్లా వ్యవసాయాధికారి విజయ్ చంద్ర



ములుగు, మార్చి 1, ప్రభాతవార్త : ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకం కింద లబ్ది పొందే రైతులు విధిగా ఈకేవైసి చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి విజయ్ చంద్ర అన్నారు. ములుగు మండలంలోని బండారు పల్లి గ్రామంలోని రైతులను కలిసి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రధాన మంత్రి కిసాన్ యోజన పథకం కింద రైతు ప్రతి సంవత్సరం రూ. 6 వేలు మూడు దఫాలుగా లబ్ది పొందుతున్నారని తెలిపారు. ములుగు మండలంలో ఇంకా 210 మంది ఈకేవైసి చేసుకోలేదని, వారు వెంటనే చేసుకొని లబ్ది పొందాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి ఎం. సంతోష్, ఏఈఓ దీపక్, రైతులు పాల్గొన్నారు.

## బిజేపీ సంకల్ప యాత్రకు తరలిన బిజెపి శ్రేణులు

ఆత్మకూరు,మార్చి1 ప్రభాతవార్త : హన్మంకొండలో జరగనున్న బిజెపి సంకల్ప బస్సు యాత్రకు శుక్రవారం ఆత్మకూరు మండల బిజేపీ పార్టీ ఆధ్వర్యంలో గూడెప్పాడ్ సెంటర్ నుంచి బిజెపి శ్రేణులు బైక్ తో ర్యాలీగా తరలివెళ్లారు ఈ కార్యక్రమంలో బిజెపీ నాయకులు ఇర్సడ్ల సదానందం. శ్రీకాంత్‌రెడ్డి బయ్య పైడి పాల్గొన్నారు.






## కాంగ్రెస్ వైపు ఇతర పార్టీ నాయకుల చూపు..

నడికూడ,ప్రభాతవార్త: అధికార కాంగ్రేస్ పార్టీలో చేరేందుకు కొందరు ఇతర పార్టీ నాయకులు,కార్యకర్తలు కాంగ్రేస్ వైపు చూస్తున్నట్లుగా తెలుస్తుంది.కొందరు నాయకులు వారి పనులు కావాలన్నా,గ్రామాల్లో రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో కూడా అధికార పార్టీలో ఉంటేనే అవకాశం ఉంటుందన్న ఉద్దేశ్యంతో కాంగ్రేస్ పార్టీలో చేరేందుకు కొందరు ప్రయత్నాలు చేస్తున్నారు.అసెంబ్లీ ఎన్నికల ముందు కొందరు పార్టీలో చేరగా పార్టీ గెలుపు కోసం కష్టపడిన నాయకులకు,కార్యకర్తలకే పార్టీలో గుర్తింపు ఉంటుందని చేరికల విషయంలో గ్రామాల్లో,మండలాల్లో అధ్యక్షుల ఆధ్వర్యంలోనే పార్టీలో చేర్చుకునే అవకాశం పార్టీ అధిష్టానం కల్పించడంతో ఎవరినైనా పార్టీలోకి చేర్చుకోవాలంటే గ్రామాల్లో కార్యకర్తల సమావేశంలో అందరి నిర్ణయం మేరకు గ్రామ కమిటి ఆధ్వర్యంలో పార్టీలోకి తీసుకోవడం జరుగుతుంది.గ్రామాల్లో కొందరి నాయకులపై ఉన్న వ్యతిరేకతతోనే ప్రజలు మార్పు కోరుకొని కాంగ్రేస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టగా పార్టీలో చేరికల విషయంలో ఆచీ తూచీ వ్యవహరిస్తూ గ్రామాల్లో ప్రజావ్యతిరేకత ఉన్న కొందరి నాయకులను మినహాయించి మిగతా నాయకులను పార్టీలోకి తీసుకోవడానికి పార్టీ నాయకులు ఉన్నట్లుగా తెలుస్తుంది.

## ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక



నడికూడ,ప్రభాతవార్త: హన్మకొండ జిల్లా నడికూడ మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన దొంతుల క్రిష్ణమూర్తి వరంగల్ జిల్లా చెన్నారావు పేట మండలం కందిగడ్డ తండా గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ ఒకే సారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యాడు.గురుకుల ఫలితాల్లో జేఎల్,పిజిటి,టిజిటి లలో ఉద్యోగాలను సాదించాడు. అతని ప్రతిభను పలువురు ప్రశంసిస్తున్నారు.

## ఉపాధ్యాయులు సంక్షేమమే పీఆర్టీయు ధ్యేయం

జిల్లా ప్రధానకార్యదర్శి పలిత శ్రీహరి

నడికూడ,ప్రభాతవార్త: ఉపాధ్యాయుల సంక్షేమమే పీఆర్టీయు ధ్యేయమని జిల్లా ప్రధానకార్యదర్శి పలిత శ్రీహరి అన్నారు.ప్రొగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్ రెడ్డి,హన్మకొండ జిల్లా అధ్యక్షులు మండల తిరుపతి రెడ్డి,జిల్లా ప్రధానకార్యదర్శి పలిత శ్రీహరి శుక్రవారం ఉపాధ్యాయుల సంక్షేమ నిది భాండ్ పేపర్‌లను నడికూడ మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో నడికూడ మండల శాఖ అధ్యక్షుడు అచ్చ సుదర్శన్,కార్యదర్శి సతీష్‌లకు అందజేశారు.ఇందులో భాగంగా జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీహరి మండలంలోని ఉపాధ్యాయులకు సంక్షేమ నిధి బాండ్లను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో పీఆర్టీయు సంఘం ఎప్పుడూ ముందుంటుందని ఉపాధ్యాయుల సమస్యలే కాకుండా ఉపాధ్యాయుల సంక్షేమం కూడా ముఖ్యమని భావించిన రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి ఉపాధ్యాయులు సంక్షేమ నిధిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఆ నిధికి సంబందించిన బాండ్ పేపర్లను ఉపాధ్యాయులకు అందజేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీఆర్టీయు రాష్ట్ర అసోషియేట్ అధ్యక్షులు నందికొండ రఘోత్తమరెడ్డి,ఉపాధ్యాయులు భద్రయ్య,రామయ్య,కోటేశ్వర్,జగదీశ్వర్,రాజేందర్,ఝాన్సీ పాల్గొన్నారు.



# విద్యార్థులు శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి



చెన్నారావుపేట, మార్చి 1, ప్రభాతవార్త

ఎగ్జిబిట్ల ప్రదర్శనతో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంచుకునే విధంగా విద్యార్థుల వివిధ రకాల ఎగ్జిబీట్ల ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. చెన్నారావుపేట మండల తిమ్మరాయన్‌పాడు సన్ థెరిసా పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఆరోగ్య శౌరీలు కరస్పాండెంట్ ప్రజలీనా వారి ఆధ్వర్యంలో సైన్స్ ఫెయిర్, అన్యువల్‌డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉదయం నుండి ఎన్నో రకాల ఎగ్జిబీట్ పరికరాలను సాయంత్రం 5గంటల వరకు ప్రదర్శించారు. అవి పనిచేసే విధానాన్ని కొంత మంది విద్యార్థులు వారు చేసిన పరికరాలు ఏవిధంగా ఉపయోగపడుతాయని వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచిప్చసిన గ్రామ గురువు యాగారెడ్డి ప్రసంగిస్తూ విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల విద్యార్థులలో ఉత్సాహాన్ని సృజనాత్మకతను పెంపొందించిన వాళ్లమవుతారని ఇలాంటి కార్యక్రమాలు స్కూళ్లో నిర్వహించడం వల్ల విద్యార్థులకు వాటిపై అవగాహన ఆలోచించుకోవడానికి మేదస్సు పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు, విద్యార్థులు, ఫాధర్ రాయప్పరెడ్డి, సీతారామచార్యులు, కన్యాస్త్రీలు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయంపరిపాలన దినోత్సవ వేడుకలు



చెన్నారావుపేట, మార్చి 1, ప్రభాతవార్త

మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా స్వయంపరిపాలన దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు భోదన చేయడం ఆకర్షించింది. ప్రతిభ కనబర్చిన వారికి ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. పాఠశాల హెడ్‌మాస్టర్‌గా బోడ రాజేందర్, మండల విద్యాశాధికారి, డీఈవోగా వేముల రాంచరణ్, పాఠశాల పీఈటీగా బోడ తరుణన, అటెండర్లుగా వేముల లక్ష్మీనారాయణ తదితరులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంగోతు భద్రయ్య, ఉపాధ్యాయులు స్వామి, కుమారస్వామి, యాకయ్య, రజిత, స్వర్ణలత, రమాదేవి, అనిత, పావని, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నర్సంపేటలో మూడు రోజులు సదరం క్యాంపులు

నర్సంపేట, మార్చి 1, ప్రభాతవార్త

నర్సంపేట ఏరియా హాస్పిటల్‌లో మూడు రోజులు సదరం క్యాంపులు నిర్వహించనున్నట్లు దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నూకల కృష్ణమూర్తి తెలిపారు.సదరం క్యాంపులు నిర్వహించాలని స్పెషల్ గ్రీవెన్స్ సెల్లో నవ తెలంగాణ దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.కలెక్టర్ స్పందించి మార్చి 16,19, 21 తేదీల్లో నర్సంపేట ఏరియా హాస్పిటల్‌లో మూడు రోజుల పాటు సదరన్ క్యాంపులు నిర్వహించబడును.రెన్యువల్ వేసుకునేవారు కొత్తవారు మార్చి 4వ తారీఖు సాయంత్రం మూడు గంటలకు మీ దగ్గరలో ఉన్న మీ సేవ సెంటర్లో స్పాట్ బుకింగ్ చేసుకోగలరు.మేము అడగగానే నర్సంపేటలో సదరన్ క్యాంపులు నిర్వహించినందుకు జిల్లా కలెక్టర్‌కి దివ్యాంగుల అందరి తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.



# నాచినపల్లి సోసైటీ ఆకస్మికంగా తనిఖీ



దుగ్గొండి, మార్చి 1, ప్రభాతవార్త

మండలంలోని నాచినపల్లి సోసైటీని డీసీవో సంజీవరెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు.లక్ష్మీపురం, తోగర్రాయి, తిమ్మంపేట సెంటర్లను తనిఖీ చేశారు.ముందుగా రికార్డుల స్టాక్ గదిని పరిశీలించారు.ఈ సందర్భంగా డీసీవో సంజీవరెడ్డి మాట్లాడుతూ తిమ్మంపేట గోదాం నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు.నాల్గు సెంటర్లను తనిఖీ చేశారు.ఆయన వెంట నోడల్ అధికారి నాగ నారాయణ, సోసైటీ చైర్మన్ సుకినే రాజేశ్వర్ రావు, వైస్ చైర్మన్ ధర్మారెడ్డి, డైరెక్టర్ పురుషోత్తం, సీవో ఓంకార్, సుధాకర్, రజిని,రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారావుపేట ఎస్సైగా అరుణ్

చెన్నారావుపేట, మార్చి 1, ప్రభాతవార్త



చెన్నారావుపేట మండల నూతన ఎస్సైగా గూడ అరుణ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.ఇక్కడ పని చేసిన ఎస్సై శ్రీనివాస్ హనుమకొండకు బదిలీ కాగా అతని స్థానంలో జనగామ జిల్లా కేంద్రంలో పని చేస్తున్న అరుణ్ అయ్యారు.ఈ మేరకు విధుల్లో చేరి బాధ్యతలు చేపట్టారు.కాగా నూతనంగా వచ్చిన ఎస్సైని పోలీస్ స్టేషన్ సిబ్బంది స్వాగతించారు.అనంతరం ఎస్సై సిబ్బందితో సమావేశమయ్యారు.

# సత్వరమే ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిశీలన



చెన్నారావుపేట, మార్చి 1, ప్రభాతవార్త

ధరణిలో నమోదైన భూముల పెండింగ్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను సత్వరమే పూర్తి చేస్తామని తాసిల్ధార్ ఫణి కుమార్ అన్నారు.దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తాసీల్ధార్ తన కార్యాలయంలో శుక్రవారం సిబ్బందితో సమావేశమయ్యారు.మొత్తం మండలంలో 110 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయన్నారు.గ్రామాల వారీగా రెవెన్యూ సిబ్బంది అప్రమత్తమై పరిశీలన కొనసాగించాలన్నారు.ఈ ప్రక్రియ పూర్తి అయ్యేంతవరకు సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు.ప్రభుత్వం ఉద్దేశించిన గడువు లోపు పెండింగ్ దరఖాస్తుల పరిశీలన పూర్తి కావాలన్నారు.ఎలాంటి సందేహాలు అనుమానాలు ఉన్న తాను సంప్రదించాలన్నారు.ఈ సమావేశంలో ఆర్ఐ స్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

# నెక్కొండ నూతన ఎస్సైగా మహేందర్



నెక్కొండ, మార్చి 2, ప్రభాతవార్త

నెక్కొండ మండల నూతన ఎస్సైగా మహేందర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించడం జరిగింది.గతంలో నెక్కొండలో విధులు నిర్వహించిన ఎస్సై జానీ పాషా బదిలీపై గీసుకొండ మండలానికి బదిలీపై వెళ్లడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై మహేందర్ మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.




# సేవాలాల్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

పాలకుర్తి, మార్చి1 ప్రభాతవార్త :

పాలకుర్తి మండలకేంద్రంలో బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలలో భాగంగా నియోజకవర్గ కేంద్రంలో ఈనెల 2న జరగబోయే జయంతి వేడకలను జయప్రదం చేయాలని కొడకండ్ల మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ గిరిజన నేతల ముఖ్య కార్యకర్తల సమావేశంలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సీఎం తోసహా నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహిస్తున్నామని, ఈ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో మండల గిరిజన నాయకులు పాల్గొన్నారు.

# మీకోసం మేము వస్తాం

## బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటిఆర్



ఆత్మకూరు,మార్చి1ప్రభాతవార్త

మేడిగడ్డ ప్రాజెక్ట్ సందర్శనకు వెళున్న క్రమంలో శుక్రవారం మార్గం మధ్యలో ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ సెంటర్ వద్ద ఎన్ ఎస్ ఆర్,హోటల్‌లో బిఆర్ఎస్ కార్యకర్తలను పరామర్శించారు.గత నెలలో పోలీస్ కేసులు ఎదుర్కొని పోలీసుల చేత గాయపడిన ఆత్మకూరు.దామెర మండలాల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కెటిఆర్ మాట్లాడి మనో ధైర్యం ఇచ్చారు.ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ బాధితులకు పార్టీ అండగా వుంటుందని భరోసా కల్పించారు.కాంగ్రెస్ ప్రభుత్వా వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలని భయపడొద్దని బిఆర్ఎస్ శ్రేణులకు సూచించారు.

# అనుమతి లేకుండాలే బోర్ల తవ్వకాలు

ఆత్మకూరు,మార్చి ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో అనుమతులు లేకుండానే వ్యవసాయ బోర్లు



వేస్తున్నారని ప్రజలనుండి అరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామాల్లో రైతులు వ్యవసాయ భూముల్లో పోటిపడి మారి ఒకరిని మించి ఒకరు బోర్లు లోతు పెంచుతున్నారని దీంతో చట్టుపక్కల ఉన్న బావులలో ఊట తగ్గుతుందని నీటి కోరత ఏర్పాడుతుందని దీంతో వ్యవసాయ బావులపై అధారపడి పంట సాగుచేస్తున్న రైతుల పంటలకు సంవృద్ధగా నీరు సరిపోవడం లేదని,పంటలు వాడిపోతున్నాయని రైతులు వాపోతున్నారు .ఇలాగే బోర్ల వినిమోగం పెరుగుతే భూగర్భజలలు తగ్గి తమ బావుల్లో నీటి లభ్యత తగ్గుతుందేమోనని పలువురు రైతులు అనుమనం వ్యక్తం చేస్తున్నారు.దినిపై భూగర్భజలాలశాఖ రెవెన్యూశాఖ అధికారులు స్పందించి నిబంధనల ప్రకారం అనుమతులతో బోర్లు వేసేల చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

### అధికారుల దృష్టికి తీసుకెళ్లిన స్పందన కరువు

బోరుబావి తవ్వకానికి ముందుగా భూగర్భ జలశాఖ అధికారుల అనుమతి తప్పనిసరి తీసుకొవాలి ఎంత లోతులో బోరు వేయాలో అధికారులు నిర్ధాణ చేసిన తర్వాత బోరు తవ్వకాలు జరపాలి.కొందరు దినికి విరుద్దంగా అనుమతులు లేకుండా బోర్ల తవ్వకాలు చేస్తున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన స్పందన కరువైందని పలువురు రైతులు అరోపింస్తున్నారు.

# ట్రాఫిక్‌తో వాహనదారుల ఇబ్బందులు

**-ట్రాఫిక్ నిబంధనలు పాటించని చిరువ్యాపారస్థులు**
**-పట్టించుకొని సంబంధిత అధికారులు**

*మహబూబాబాద్,మార్చి1,(ప్రభాతవార్త*

మహబూబాబాద్‌లో చిరువ్యాపారస్థులు ట్రాఫిక్ నిబంధనలను గాలికొదిలేశారు. చిరు వ్యాపారస్థులు, తోపుడుబండ్ల వారు తమ వ్యాపారాలను రోడ్డుపైనే పెట్టుకొని విక్రయిస్తున్నారు. దాంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులను



ఎదుర్కొంటు న్నారు. గతంలో రెవెన్యూ డివిజన్‌గా ఉన్నప్పుడు రద్దీ తక్కువగా ఉండడంతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా వాహనదారులు ప్రయా ణాలు చేసేవారు. ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లాగా ఆవిర్భవించడంతో జిల్లాలో మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల, ఇంజ నీరింగ్ కళాశాల, హార్టికల్చర్ కళాశాలలు ఏర్పడడంతో జిల్లాలో వివిధ శాఖలకు సిబ్బంది కూడా పెరుగడంతో రద్దీ విపరీతంగా పెరిగిపోయింది. దీంతో ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు సత మతం అవుతున్నారు. తొర్రూరు బస్టాండ్ నుండి రైల్వేస్టేషన్ వరకు వెళ్లాలంటే ఈశ్వర్ వాచ్‌కో పక్కన తోపుడుబండి రోడ్డుమీదకు ఉండడంతో వాహనదారులు యుటర్న్ తీసు కోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కో వాల్సి వస్తుంది. అదే విధంగా శ్రీరామ మెడికల్ ప్రక్కనే మరో పండ్లబండి ఉండ దంతో నెహ్రూసెంటర్‌కు వెళ్లాలంటే వాహన దారులు తీవ్ర అవ స్థలు ఎదుర్కొవల్సి వస్తుంది. దూర ప్రాంతాలకు ఉద్యోగాల నిమిత్తం వెళ్లేవారు తమ వాహనాలను రైల్వే స్టేషన్ పార్కింగ్‌లో పెట్టకుండా రోడ్డుపై ట్రాఫిక్ పోలీసులు ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలంలో పెట్టి సాయంత్రం వారు వచ్చే వరకు అక్కడే తమ వాహనాలను ఉంచు తున్నారు. దీంతో ఇతర ప్రాంతాల నుండి వచ్చే వాహన దారులు షాపింగ్ చేయాలంటే తమ వాహనాలను పార్కింగ్ స్థలం లేకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో షాప్





యజమానులు తమ స్వంత వాహనాలను పెట్టుకోవడానికి, షాప్‌కు వచ్చే వారి వాహనాలు కూడా పెట్టుకోవడానికి పార్కింగ్ స్థలం లేక షాపు ఎదుట పెట్టడంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా తోపుడు బండ్లు, మధ్యలో కారు, ద్విచక్ర వాహనాలు వెళ్తుండడంతో కాలినడకన వెళ్లే ప్రజలు ఎప్పుడు ఎం జరుగు తుందోనని బిక్కుబిక్కు మంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఉందని ప్రజలు వాపోతున్నారు. ఇంతా జరుగుతున్నా సంబందిత అధికారులు మాత్రం తమకేమి పట్టనట్టు నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు ఈ సమస్యను పరిష్కరిస్తారో లేదో వేచిచూడాల్సిందే.

# మహాశివరాత్రికి పకడ్బందీ ఏర్పాట్లు

**- అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి**
**- ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి**

*పాలకుర్తి, మార్చి1 (ప్రభాతవార్త :*

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతం చేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విరెడ్డి అన్నారు. శుక్రవారం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుత అధికారులందరు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈనెల 7నుంచి 11వ తేదీ వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతాయని తెలిపారు. ఈ మేరకు భద్రతా లోపం తలెత్తకుండా పోలీస్‌శాఖ పటిష్ట బందోబస్తు నిర్వహించాలన్నారు. అలాగే హెల్త్‌క్యాంపులు ఏర్పాటు చేసి అనారోగ్యంతో వచ్చే భక్తులకు మందులు అందచేసి డాక్టర్లు, స్టాఫ్, 108వాహనాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. అదేవిధంగా భక్తులకు తాగునీరు 24గంటలు అందించాలన్నారు. ఆలయం లోపల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. విద్యుత్‌కు అంతరాయం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. అలాగే నిరంతరం అన్నదానం ఉంటుందని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం 24గంటలు బస్సులు అందుబాటులో ఉండాలని



ఆదేశించారు. బావుల వద్ద కంచెలు, పెయింట్ వేసి ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. బెల్టుషాపులను మూసివేయాలని పేర్కొన్నారు. చలువ పందిళ్లు, భక్తుల రద్దీ దృష్ట్యా ప్రసాదం కౌంటర్లు అదనంగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే మొత్తం 32సీసీకెమెరాలతో బ్రహ్మోత్సవాల పర్యవేక్షణ ఉంటుందన్నారు. వీఐపీ దర్శనాలకోసం ఒక్కరికి రూ.1000 చెల్లించాలని తెలిపారు. అలాగే ఈ బ్రహ్మో త్సవాలు బ్రహ్మాండంగా జరగాలని ఆమె కోరారు. అనంతరం మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. కార్య క్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఈవో లక్ష్మీప్రసన్న, ఆర్డీవో వెంకన్న, ఏసీపీనర్సయ్య, ఎంపీపీ నాగిరెడ్డి, జడ్పీటీసీ శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అవినీతిలేని పాలనను అందిస్తాం..

**-పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనులు**
**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**
**-కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కుల పంపిణీ**

*రేగొండ, మార్చి 1, ప్రభాతవార్త*

అవినీతి లేని పాలనను అందిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఎంపిడిఓ కార్యాల యంలో ఎంపిపి పున్నం లక్ష్మీ-రవి ఆధ్వర్యంలో రేగొండ, గోరు కొత్తపల్లి మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన 151మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హజరై చెక్కులను అందజేశారు. వర్షాకాలంలో భారీ వర్షాలకు తెగిన చెరువులకు, కుంటలకు మరమ్మతులు చేసేందుకు నిధులు మంజూరు చేయించానని తెలిపారు. వచ్చే వర్షాకాలం సీజన్ లోపు మరమ్మత్తు పనులు అన్ని చేపిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో 16కోట్ల రూపాయలతో మిషనరీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్లఉ సత్యనారాయణ రావు, వీరభద్రం, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, ఎంపిటీసీలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## జాతీయ ఆరోగ్యమిషన్‌లో
# ఉద్యోగ అవకాశాలు

*మహబూబాబాద్,మార్చి1,(ప్రభాతవార్త*

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జాతీయ ఆరోగ్యమిషన్‌లో ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ప్రతిపాదికన ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు జిల్లా వైద్యాధికారి అంబరీష శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో భాగంగా రిఫ్రిజిరేటర్ మెకానిక్ పోస్టు-1, ఎం.ఎల్‌హెచ్‌పిలు-10, స్టాఫ్‌నర్సు-10, క్వాలిటి మేనేజర్-1, ఫార్మసిస్ట్-1, ఆర్‌బిఎస్‌కె మెడికల్ ఆఫీసర్‌లు-09, సపోర్టింగ్ స్టాఫ్-1, ఫిజియో థెరపిస్ట్-1, రేడియో గ్రాఫర్(పురుష)-1, స్టాఫ్‌నర్సు(24గంటలు)-2 పోస్టులు ఉన్నాయన్నారు. ఇట్టి ఉద్యోగాలకు ఈ నెల 3 నుండి 7వ తేదీ వరకు ధరఖాస్తు చేసుకో వాలన్నారు. ఒసి/ఈడబ్ల్యూఎస్ వారికి రూ.300ఫీజు, ఎస్సి/ఎస్టి/బిసి/పిడబ్ల్యూడి వారికి రూ.250ఫీజులు నిర్ణయించడం జరిగిందన్నారు. ఇట్టి ఫీజును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పేరు మీదుగా డిడిని తీసి ధరఖాస్తుకు జతచేసి 7వ తేదీ సాయంత్రం 5గంటల లోపు సమర్పించాలన్నారు. పూర్తి వివరాలకు మహబూబాబాద్. తెలంగాణ.గౌ.ఇన్ వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు.

## ప్రశాంతంగా కొనసాగుతున్న
# ఇంటర్ పరీక్షలు

*జనగామ టౌన్, మార్చి1 (ప్రభాతవార్త :*

జనగామ జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని డీఐఈవో బైరి శ్రీనివాస్ తెలిపారు. 18పరీక్షా కేంద్రాలలో బుధవారం నుంచి ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు ప్రారంభం కాగా, శుక్రవారం జరిగిన పరీక్షకు ముందుగా డీఐఈవో శ్రీనివాస్ చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ అధికారులకు జనగామ పోలీస్‌స్టేషన్‌లో తగిన సూచనలు అందించారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా పరీక్షలకు 4398మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 18పరీక్షా కేంద్రాలకు హాజరు కావాల్సిన జనరల్ విద్యార్థుల సంఖ్య 3308 ఉండగా 3235మంది విద్యార్థులు మాత్రం హాజరయ్యారని, 73మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. ఒకేషనల్ పరీక్షలకు 1289మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 1163మంది విద్యార్థులు హాజరు కాగా, 126మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. మొత్తం జనరల్, ఒకేషనల్ పరీక్షలకు సంబంధించి 4597మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 4398మంది విద్యార్థులు హాజరు కాగా, 199మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 95.65శాతం మంది హాజరైనట్లు తెలిపారు. శుక్రవారం పరీక్షలకు డీఐఈవో బైరి శ్రీనివాస్, డీఈసీ సభ్యులు కె.ఆంజనేయరాజు దేవరుప్పుల ప్రభుత్వ జూనియర్ కాలేజీ(గర్ల్స్), కొడకండ్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలను, సందర్శించారు. ఫ్లయింగ్‌స్క్వాడ్ సభ్యులు నర్మెటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, జనగామలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఏబీవీ జూనియర్ కళాశాల, (ఎ) అండ్ (బి) సెంటర్లను సందర్శించి పరిశీలించారు. మోడల్ జూనియర్ కళాశాలలను సందర్శించినట్లు తెలిపారు.

## కొండా సురేఖను మర్యాదపూర్వకంగా
# కలిసిన టీఎన్‌జీఓస్

*ప్రభాతవార్త-సుబేదారి:*

హనుమకొండ జిల్లా టీఎన్‌జీఓస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో దేవాదాయ అటవీశాఖ మాత్యులు కొండా సురేఖను ఉద్యోగ సంఘాల నేతలు మర్యాదపూర్వకంగా కలిసి మార్చ్ 6వ తేదీన ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియంలో జరిగే స్టాండింగ్ కౌన్సిల్ సమావేశానికి హాజరు కావాలని కోరడం జరిగింది.ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ 6వ తేదీన స్టాండింగ్ కౌన్సిల్ సమావేశానికి జిల్లా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరు అవుతారని అట్టి సమావేశంలో ఉద్యోగులకు సంబంధించిన పలు తీర్మానాలను చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, కేంద్ర సంఘం నేతలు శ్యామ్ సుందర్, భూక్యా రామునాయక్, మోయిజ్, లక్ష్మీ ప్రసాద్, సలీం, రాజేష్ ఖన్నా, పృథ్వి, నవీన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# త్వరలో ప్రజాపాలన సేవా కేంద్రాలు

**- కలెక్టర్ రిజ్వాన్‌భాషా షేక్**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

త్వరలో ప్రజా పాలన సేవా కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. జిల్లాలోని మున్సిపాలిటీ, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజాపాలన సేవా కేంద్రాలు ఏర్పాటు చేస్తామని వివరించారు. అన్ని పని దినాల్లో ఉదయం 10.30గంట లనుంచి 5గంటల వరకు కేంద్రాలు కొనసాగుతాయని వివ రించారు. ఆయా కేంద్రాల్లో ఒక అధికారి, ఒక ఆపరేటర్ ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు కల్పించాలని ఆదే శించారు. అలాగే జిల్లాలోని ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షా కేంద్రాల్లోకి పోలీసులు అను మతించిన తరువాతే అధికారులు, సిబ్బంది లోపలికి వెళ్లాలని సూచించారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు ఎట్టిపరిస్థితుల్లో అనుమ తించవద్దని స్పష్టం చేశారు. అంతకుముందుగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్నిజిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో మాట్లాడారు. ఇంటర్, పదవ తరగతి పరీక్షలు, ప్రజాపాలన దరఖాస్తులపై వివరాలు



సేక రించారు. ఈనెలలో మొత్తం పరీక్షలు ఉన్నాయని తెలిపారు. ఇటీవల చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా కొందరు దరఖాస్తులలో సమాచారం, జిరాక్స్ కాపీలు లేవని, వాటిని త్వరలో ప్రారంభించ నున్న ప్రజాపాలన సేవాకేంద్రాల్లో మళ్లీ ఇవ్వ వచ్చని, అలాగే నూతన దరఖాస్తులు చేసుకోవచ్చని సీఎస్ స్పష్టం చేశారు. ఎంపీడీవో, మున్సిపల్ కార్యాల యాల్లో ఏర్పాటు చేయనున్న ప్రజాపాలన సేవా కేంద్రాల్లో నూతన దరఖాస్తులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఇది నిరంతర ప్రక్రియ అని వెల్లడించారు. ఆయా కేంద్రాల్లో ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్, కంప్యూటర్ దానికి ఇంటర్నెట్ కనెక్షన్ ఉండాలని తెలిపారు. ఆయా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం ఇంటర్, పదవ తరగతి పరీక్షలపై సమీక్షించారు. ఈనెల మొత్తం పరీక్షలు కొనసాగుతాయని వివరించారు. ఒక నిముషం ఆలస్యంగా విద్యార్థులు వస్తే సరైన కారణం ఉంటే అనుమతించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి ప్రతీ ఒక్కరిని తనిఖీచేసి లోపలికి పంపాలని ఆదేశించారు. ఉదయం 9గంటల



నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఎవరిని బయటకు పంపవద్దనిసూచించారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే సెల్‌ఫోన్లు అనుమ తించాలని సీఎస్ స్పష్టంచేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జడ్పీసీఈవో అనిల్‌కుమార్, డీఆర్‌డీవో పీడీ మొగులప్ప, డీఐఈవో శ్రీనివాస్, డీఈవో రాము, డీపీవో రంగాచారి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పూజార్ల కుటుంబాలను ఆదుకునేది ఎవరో..?

**-అనారోగ్యంతో మృత్యువాత పడుతున్న పూజారులు**

**-సిద్దబోయిన దశరథ మృతితో ఆందోళన ఆయన కుటుంబం**

**-కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా ఇచ్చిన మంత్రి సీతక్క**

*మేడారం, ప్రభాతవార్త :*

కోట్లాది మంది భక్తులకు తీర్చి దీవెనలు అందించే సమ్మక్క సారలమ్మ, పగిడిద్దరాజు, గోవింద రాజు, దేవతల కొలువులో ఉండే పూజా రులు, అనారోగ్యంతో మృతిచెందుతున్నారు. ఆ కుటుంబాలకు ఆదుకునే దిక్కు లేకుండా పోయిందని ఆరోపణలు వస్తున్నాయి. నాలుగు రోజుల క్రితం సమ్మక్క పూజార్ల కమిటీలో సమ్మక్క పూజారి సిద్దబోయిన దశరథం అనారోగ్యంతో మృతిచెందాడు. అతడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆ ఇద్దరు పిల్లలు కూడా చిన్నవయస్సు వాళ్ళే కావడం, ఆ సమయంలో కుటుంబాన్ని పోషించి పెద్ద దిక్కుగా నిలిచే కన్నతండ్రి అనారోగ్యానికి గురై మృతిచెందడం గుండెలు పగిలే విదంగా ఆ పిల్లలు రోధించ సాగారు. అంత ేకాకుండా దశరథం నాలుగు రోజులుగా అనా రోగ్యానికి గురై ఇంట్లో ఉంటు న్నారు. మెరుగైన వైద్యం తీసుకునేందుకు ఆర్థిక స్తోమత లేకపోవడం ఎవరికి చెప్పుకోలేక పోయాడు. తిరుగు వారం పండుగ రోజున ఉన్న ట్టుండి ఇంట్లోనే పడుకుని చని పోయాడు. ఈ విషయాన్ని



గమ నించిన భార్య భర్తను లేపడంతో ఎంతకు కదలకపోగా చనిపోయాడని గమ నించింది. ఈ విషయం అంతటా వ్యాపించింది. విషయం తెలుసుకున్న పూజార్లంతా సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో తోటి పూజారి అనారోగ్యంతో చనిపోవడం ఎంతో బాధాకరమని అన్నారు. ఈ క్రమంలో విషయం తెలుసుకున్న రాష్ట్ర శిశు మహిళా సంక్షేమం, పంచాయతీరాజ్ శాఖల మంత్రి సీతక్క మేడారాన్ని సందర్శించి సమ్మక్క పూజారి దశరథం కుటుంబసభ్యులను పరామర్శించారు. భార్య పిల్లలను ఓదార్చి భరోసా ఇచ్చారు. ధైర్యంగా ఉండాలని ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళి తప్పకుండా ఆదుకుంటామని తెలిపారు. గత సంవత్సరం కరోనా సమయంలో సమ్మక్క ప్రధాన పూజారి మునేందర్ కుమారుడు సమ్మారావు కరోనాతో చనిపోయాడు. అతని పిల్లలు కూడా చిన్నవాళ్ళే కావడం ఆందోళనకు గురి చేసింది. మరుసటి ఏడాది సమ్మక్క పూజార్లలో ఒకరైన సిద్దబోయిన లక్ష్మణ్‌రావు అనారోగ్యంతో మృతిచెందాడు. జిల్లా కలెక్టర్ గాని, ఐటిడిఏ పీవో గాని, దశరథం కుటుంబాన్ని సందర్శించి చేయూత నివ్వాలని కోరుతున్నారు.




## స్మార్ట్ అగ్రికల్చర్ మెగా ఎక్స్పో విజయవంతం

**మన అగ్రిటెక్ ఎండి పి.రమేష్**

*పోచమ్మ మైదాన్, మార్చి 01, ప్రభాతవార్త*



వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో గత కొన్ని సంవత్సరాలుగా అతి తక్కువ ధరలలో రైతాంగా నికి అవసరమైన ఆధునిక వ్యవసాయానికి అవసరమైన పనిముట్లను యంత్రాలను అందిస్తున్న మన అగ్రిటెక్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన స్మార్ట్ అగ్రికల్చర్ మెగాఎక్స్పో ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ భారత దేశమే వ్యవసాయ ఆధారిత దేశమని, ఉమ్మడి వరంగల్ జిల్లాలో అన్ని పంటలకు అన కూలమని నూతన టెక్నాలజీ మారుతున్న వ్యవసాయ విధా నాలకు అను గుణంగా సైన్సు అండ్ టెక్నాలజీని ఉపయోగించుకుని తక్కువ శ్రమతో ఎక్కువ పని చేస్తూ మంచి ఆదాయ వనరులు పెంచుకునే అవకాశం ఉంద న్నారు. రైతు సోదరులో అవగాహన రావడం కోసం స్మార్ట్ అగ్రికల్చర్ మెగా ఎక్స్పో కార్యక్రమం నిర్వహించినట్టు మన అగ్రిటెక్ ఎండి పాశికంటి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రకరకాల వ్యవసాయ పరికరాల ఉత్పత్తుల ప్రతినిధులు, మన అగ్రిటెక్ సంస్థ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

*కాజీపేట, ప్రభాతవార్త :*



కాజీపేల 61 డివిజన్‌లో అభివృద్ధి పనులను స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 61వ డివిజన్‌లోని కేయూ 100 పీట్ల రోడ్డులో రూ.కోటి యాబైలక్షల నిధులతో డ్రైయినేజీని నిర్మించనున్నట్లు తెలిపారు. లోటస్ అపార్ట్ మెంట్ వాసులు, స్థానిక ప్రజలు విన్నపం మేరకు ఎన్నికల ముందు ఇచ్చిన ఈ హామీని నెరవేర్చుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కుల రమాకాంత్‌రెడ్డి, సాగరికరావు, రమేష్, ఎ.నాగరాజు తదతరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో లోకసభ ఎన్నికల వేళ

**మొదటి పేజీ తరువాయి :**

సీఎం రేవంత్ రెడ్డి నాడు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎండగట్టిన విషయం విదితమే. ఆంధ్ర కాంట్రాక్టర్లకు ప్రాజెక్టుల ఎస్టిమేషన్ పెంచి నాటి ఇరిగేషన్ మంత్రి హరీష్ రావు కల్వకుంట్ల కుటుంబం కమిషన్లకు కక్కుర్తి పడడంతో నాణ్యత లోపించి మేడిగడ్డ కుంగిపోవడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు, ఎమ్మెల్యేలు ఉన్నతాధికారులతో పాటు నిపుణులతో సందర్శించాలని నిర్ణయించి ప్రతిపక్ష హోదాలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేను కూడా ఆహ్వానించారు. కాగా మాజీ మంత్రి కేటీఆర్ తిరస్కరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన బీఆర్ఎస్ పార్టీ అబాసు పాలవడం జీర్ణియించుకోలేక మేడిగడ్డ ప్రాజెక్టును రిపేరు చేసి రైతులకు నీళ్లు అందించాలని మాజీ మంత్రి కేటీఆర్, హరీష్ రావు బృందం ఎమ్మెల్యేలు, నేతలతో కలిసి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పోలీసులకు, బీఆర్ఎస్ నేతలకు, ఎమ్మెల్యేలకు తోపులాట జరిగి ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. దొంగే.. దొంగ అన్నట్లు లోకసభ ఎన్నికల్లో లబ్ధి పొందదానికి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టును సందర్శించడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు ఆరోపిస్తున్నారు. ఇటీవలనే మాజీ



మంత్రి కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డి మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. లోకసభ ఎన్నికల వేళ బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ ఢీ అంటే ఢీ పోటాపోటీ సందర్శనలతో రాజకీయం హీటెక్కింది. తెలంగాణ రాష్ట్ర ప్రజలతో పాటు రాజకీయ విశ్లేషకులు సైతం బీఆర్ఎస్ పార్టీ అనుసరిస్తున్న విధానాలను ఎండగట్టడం విశేషం.


**బీఆర్ఎస్‌కు ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టిన బుద్ది రాలేదు....**

**-మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే రేవూరి**



కాగా ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అవినీతి నిరంకుశ పాలనకు తెలంగాణ ప్రజలు స్వస్తి పలికారని అయిన బీఆర్ఎస్ పార్టీకి బుద్ది రాలేదని రాష్ట్ర అటవీశాఖ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ బీఆర్ఎస్ పార్టీపై మండిపడ్డారు. గృహజ్యోతి, మహాలక్ష్మీ పథకాలను వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఖిలా వరంగల్లో మంత్రి సురేఖ ప్రారంభించిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీపై నిప్పులు చెరిగారు, మరియు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పరకాల నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 10 సంవత్సరాల మజీ సీఎం కేసీఆర్ పరిపాలనలో తెలంగాణలోని సహజ వనరులను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దోపిడి చేశారని కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరుతో కోట్ల రూపాయలు దిగమింగరాని ప్రజలు వారిని తిరస్కరించిన సిగ్గు రాలేదని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీపై మండిపడ్డారు.

జనగామ వార్త



## నాణ్యమైన విద్యను అందించడం అభినందనీయం



**బచ్చన్నపేట, మార్చి1 ప్రభాతవార్త :**
ఉన్నత ప్రమాణాలతో పాఠశాలలను స్థాపించి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం అభినందనీయమని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో వాణిస్కూల్ స్థాపించి 25సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం రాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చక్కటి విద్యాబోధన అందించి మరింత ఉన్నత స్థానానికి పాఠశాల ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో శ్వేత,శ్రీలత, పద్మ స్వాతి,రవళి తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న నమూనా పోలింగ్

**తరిగొప్పుల, మార్చి1 ప్రభాతవార్త :**




మండల పరిధిలోని స్థానిక జిల్లా ప్రజాపరిషత్ సెకండరీ బాలుర పాఠశాలలో విద్యార్థులకు నమూనా ఎలక్షన్‌ను సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు పి.ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం విజయవంతంగా నిర్వహించారు. 6వ తరగతి నుంచి9వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఎన్నికల్లో పోటీదారులుగా, ఓటర్లుగా, ఎన్నికల సిబ్బంది, పోలీసులు, ఏజెంట్లుగా విధులు నిర్వర్తించి అబ్బురపరిచారు. విద్యార్థులకు ఎన్నికల విధానంపై ప్రత్యక్షంగా అవగాహన కల్పించేందుకు మాక్‌పోలింగ్‌ను నిర్వహించినట్లు ఇన్‌చార్జి హెచ్‌ఎం జి.జోసఫ్‌బేబీ తెలిపారు. ఈ నమూనా ఎన్నికలలో పాఠశాలలోని9వ తరగతి చెందిన వంశీకృష్ణ, సంధ్య, కీర్తన, అఖిల్‌సాయి నలుగురు విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.నర్సయ్య, యాదగిరి, శ్రీనివాస్, రజని, నీరజ, అమర్నాథ్, సీఆర్పీ మహాలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీల ఏబీసీడీ వర్గీకరణ సాధనే మాదిగ అమరవీరులకు నిజమైన నివాళి

**రఘునాథపల్లి, మార్చి1 ప్రభాతవార్త :**
మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు మాదిగ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు గంధమాల ఉదయ్ మాదిగ అధ్యక్షతన మాదిగ అమరవీరుల దినోత్సవం సందర్భంగా పూలమాలవేసి కొవ్వొత్తులతోఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహాజన సోషలిస్ట్‌పార్టీ జిల్లాప్రధాన కార్యదర్శి జేరిపోతుల సుధాకర్ మాదిగ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కడారి శ్రీకాంత్, విక్రమ్, విజయ్, సతీష్, ప్రభాస్, సౌష్నవ్, దీక్షిత్, అఖిల్, నాగరాజు, సాయివైభవ్, అజయ్, మదన్, అరవింద్, అన్వేష్, వివేక్, బైరపాక నరసింహారావు, ఎల్లేశ్, నాగేష్, నర్సయ్య పాల్గొన్నారు.



## యువత ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**తరిగొప్పుల, మార్చి1 ప్రభాతవార్త :**
మండలపరిధిలోని అక్కరాజుపల్లి గ్రామ బస్టాండ్ వద్ద యూనిక్యూ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్మెట సీఐ సాయిరమణ, స్థానిక ఎస్ఐ అయ్యల శ్వేత పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రయాణీకుల దాహార్తి తీర్చేందుకు యూత్‌సభ్యులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. అనంతరం యూత్‌సభ్యులు సీఐ ఎస్ఐలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అమరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వీరేందర్, మాజీ ఎంపీటీసీ కిష్టయ్యగౌడ్, వీరన్న, ఐలయ్య, వెంకటేశ్, నరసింహులుగౌడ్, రమేష్‌గౌడ్, కరుణాకర్‌గౌడ్, యూత్‌సభ్యులు పాల్గొన్నారు.

## కేటీఆర్ మేడిగడ్డ యాత్రకు బీఆర్ఎస్ నాయకుల ఘనస్వాగతం



**రఘునాథపల్లి, మార్చి1 ప్రభాతవార్త :**
కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్‌పార్టీ చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పికొట్టేందుకే బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ జడ్పీచైర్మన్లు, డీసీసీబీ చైర్మన్లతో కలిసి శుక్రవారం మేడిగడ్డ బ్యారేజీ సందర్శనకు వెళ్లుతున్న క్రమంలో మండలకేంద్రంలోని సబ్‌స్టేషన్ వద్దకు చేరుకోగానే మండల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు బస్సుయాత్రకు ఘనస్వాగతం పలికారు. బీఆర్ఎస్‌పార్టీ నాయకులను చూసిన కేటీఆర్ బస్సును ఆపి దిగివస్తుండగా టపాసులు కాల్చి పెద్దఎత్తున నినాదాలు చేస్తుండగా కేటీఆర్ వారికి అభివాదం చేస్తూ మేడిగడ్డకు బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బొల్లం మణికంఠ, పార్టీ జిల్లానాయకులు మారజోడు రాంబాబు, ఎర్రోళ్లకుమార్, మండల అధ్యక్షుడు వారాల రమేష్, మార్కెట్ మాజీ వైస్‌చైర్మన్ ముసిపట్ల విజయ్, నామాల బుచ్చయ్య, మాజీ సర్పంచ్ పోకల శివకుమార్, మాజీ డైరెక్టర్ చెంచు రమేష్, మాజీ సర్పంచ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం



**బచ్చన్నపేట, మార్చి1 ప్రభాతవార్త :**
మండలకేంద్రంలో మాదిగ అమరులను స్మరించుకుంటు వారి చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంఎస్పీ జిల్లా నాయకులు అల్వాల నర్సింగరావు మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ నివాళి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి అల్వాల రాజు మాదిగ, మాదిగ అమరుల త్యాగాన్ని స్మరిస్తూ వారి త్యాగాల సాక్షిగా ఎస్సీ వర్గీరణ సాధిస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు కర్రె శ్రీనివాస్ మాదిగ, చెప్పాల లక్ష్మయ్య, చెప్పాల మల్లేశం, బండసిద్దులు, కర్రెశ్రీను, పికిలిరవి, కొల్లూరి శ్రీకాంత్, రాగిచెట్టి ముత్తయ్య, సిద్దిమల్లు, ప్రవీన్, అజయ్, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ధరణి పోర్టల్ సమస్యలపై ప్రత్యేక దృష్టి



**తరిగొప్పుల, మార్చి1 ప్రభాతవార్త :**
మండలపరిధిలోని స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో ధరణిలో పొందుపరిచిన పెండింగ్ ధరఖాస్తులను పరిశీలించేందుకు తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మండలస్థాయిలో స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేయడం జరిగిందని శుక్రవారం 1వ తేదీనుంచి ఈనెల 9వ తేదీ వరకు పెండింగ్ సమస్యలను పరిష్కరించే ప్రక్రియ చేపట్టినట్లు ఎమ్మార్వో కిష్టయ్య తెలిపారు. గ్రామాలు షెడ్యూల్ వారిగా అర్జీలు విచారణ నివేదిక రూపొందించి పై అధికారులకు పంపిస్తామని ఎమ్మార్వో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవీందర్, సీనియర్ అసిస్టెంట్ కృష్ణ, శ్రీనివాస్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## చెరువునీటిని అక్రమంగా తోడేస్తున్న వైనం..!



**తరిగొప్పుల, మార్చి1 ప్రభాతవార్త :**
ఎండాకాలం అంతా ముున్ముందు ఉండగా ప్రస్తుతం ఎండలు మండిపోతున్నాయి. మనుషులతోపాటు పశువులు, పక్షులకు కూడా నీరు ఎంతో అవసరం. నీటి వనరులను ఎంతగా రక్షించుకుంటే అంత భూగర్భజలం ఉంటుంది. కానీ మండలపరిధిలోని స్థానిక గొల్లకుంట చెరువునుంచి కొందరు ఎలాంటి అనుమతులు లేకుండా నీటిని అక్రమంగా తోడేస్తున్నారు. వర్షాకాలంలో వానలకు చెరువు నిండుగా నిండింది. నీరు నిలువ ఉండడంతో ఇన్ని రోజులు చెరువు సమీపంలోని బోర్లు బావులు అధికంగా పోసి పంటలు సాగవుతున్నాయి. కాగా, కొందరు అక్రమంగా నీటిని మోటార్లు భిగించి తోడేస్తూ చెరువులు లూటీ చేస్తున్నారు. ఈ చెరువు వట్టిపోతే పశువులు, జీవాలు నీరు తాగేందుకు ఎటువంటి వనరులు లేవని రైతులు, గొర్లకాపరులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు దృష్టిసారించాలని స్థానికులు కోరుతున్నారు. ఇట్టి విషయంపై తహసీల్దార్ కిష్టయ్యను వివరణ కోరగా తమ దృష్టికి రాలేదని తప్పకుండా చర్య తీసుకుంటామని తెలిపారు.

## సీపీఎం ఆధ్వర్యంలో మహాధర్నా

**బచ్చన్నపేట, మార్చి1 ప్రభాతవార్త :**
మండలంలోని 26గ్రామాలలో ఉన్న ఇండ్లు లేని నిరుపేదలకు గోపాల్‌నగర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న 174సర్వేనంబరులో గల ప్రభుత్వ అసైన్డ్ భూమిని ఇండ్లులేని నిరుపేదలకు 150గజాల ఇంటిస్థలాన్ని ఇచ్చి ఇంటినిర్మాణం కోసం రూ.5లక్షలు మంజూరు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఎం బచ్చన్నపేట మండలకమిటీ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తానుంచి వందలాదిమంది పేదలతో తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, రామగళ్ల అశోక్, బైరవగోని బలరాం, తాడూరి వెంకటమ్మ, పర్వతం నరసింహులు, అన్నెబోయిన రాజు, కంత్రి ఐలయ్య, పొన్నాల రాజవ్వ, శోభ, బుచ్చమ్మ, ఈదమ్మ, బాలరాజు, కర్ణాకర్, మణి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# సాంఘీక బహిష్కరణ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**-మోకు దెబ్బ రమేష్ గౌడ్ డిమాండ్**

*నర్సంపేట, మార్చి 1, (ప్రభాతవార్త)*

నిజామాబాద్ జిల్లాలో సాంఘీక బహిష్కరణ చేసిన వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గౌడ్ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 6న జగిత్యాల జిల్లా మెట్టుపల్లి మండలం ఆత్మనగర్, ఆత్మకూర్ గ్రామాలలో గౌడ కుటుంబాలను గ్రామ అగ్రకులస్తులు సాంఘీక బహిష్కరణ చేసిన సంఘటన మరువక ముందే మరో సంఘటన జరుగడం దురదృష్టకరమన్నారు. నిజామాబాద్ జిల్లా కమ్మర్ పల్లి మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన 82 మంది గౌడ కుటుంబాలను గ్రామ అభివృద్ది కమిటీ(వీడీసి) సభ్యులు సాంఘీక బహిష్కరణ చేయడం జరిగిందన్నారు. కల్లు వృత్తినే జీవనాధారంగా జీవించే గౌడ కులస్తులు 15 రోజులుగా బహిష్కరణతో దినదిన గడంగా కాలం వెళ్ల దీస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సాంఘీక బహ్కిరణ విషయంపై జిల్లా ఎస్పికి ఫిర్యాదు చేశామన్నారు.



స్పందించిన బెంగాల్ సిఐ, ఎస్ఐలు వెంటనే వీడీసీ సభ్యులపై నాంకే వాస్తే కేసులు నమోదు చేసి చేతులు దులుపుకున్నారని పేర్కొన్నారు. బహిష్కరణ చేసిన వారిపై చర్యలు తీసుకోవాల్సిన పోలీస్ అధికారులు ఫిర్యాదు చేసిన గౌడ కులస్తులను స్టేషన్‌కు పిలిపించి 2గంటల పాటు నిలబెట్టి ఇబ్బందులకు గురి చేశారని ఆయన ఆరోపణ చేశారు. పైగా వీడీసీ సభ్యులను బహిష్కరణ చేసిన వారితో రాజీచేసుకోవాలని బెదిరింపులు చేశాడన్నారు. బహిష్కరణ అంశాన్ని పక్కనపెట్టి అబ్కారీ కల్లు సొసైటి పరిధిలోని అంశాలను తెరపైకి తెచ్చి ఇబ్బందులకు గురి చేస్తునాన్నరని వివరించారు. ఇప్పటికైనా సాంఘీక బహిష్కరణ చేసి వీడీసీ సభ్యులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, లేని ఎడల మోకుదబ్బ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని రమేష్‌గౌడ్ తెలిపారు.

# నర్సంపేట వార్త

## ఖానాపురం ఎస్ఐగా రఘుపతి

*ఖానాపురం, మార్చి 1, (ప్రభాతవార్త)*



ఖానాపురం ఎస్ఐగా రఘుపతి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బదిలీల్లో భాగంగా ఇక్కడ విధులు నిర్వహిస్తున్న మాధవ్ బదిలీ కాగా ఎస్ఐ రఘుపతి రఘునాథపల్లి నుండి ఖానాపురంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, చదువులపై దృష్టిసారించాలన్నారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని లేని యెడల చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ప్రధానమంత్రి సూర్యోదయ్ పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

*నర్సంపేట, మార్చి 1, (ప్రభాతవార్త)*



భారతదేశ ప్రధాని మోడి ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి సూర్యోదయ్ పథకాన్ని నర్సంపేటలోని తపాల కార్యాలయం ద్వారా ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్ తెలిపారు. పెరిగిన విద్యుత్ ఖర్చులు తగ్గించుకోలేక, బిల్లులు కట్టలేక సతమతమవుతున్న వారికి సౌర విద్యుత్ కచ్చితంగా ఓ చక్కని అవకాశం. అయితే సౌర విద్యుత్ పథకాలు, మెకానిజం ఏర్పాటు చేసుకోవాలంటే మాత్రం తడిసిమోపెడవుతుంది. కేంద్రం సబ్సిడీ ఇచ్చినా కూడా ఆ ధరను తట్టుకోలేక జనం సాంప్రదాయ విద్యుత్ సరఫరాపై ఆధారపడుతున్న కేంద్రం ఎంతగా ప్రచారం చేసినా, జనం మాత్రం సౌర విద్యుత్‌వైపు చూడడం లేదు. అయితే ఇప్పుడు పరిస్థితి నుంచి జనాన్ని బయటకు తెచ్చేందుకు కేంద్రం ఓ చక్కటి ప్లాన్ చేసింది. ప్రజలకు రుణభారం లేకుండా భారీగా సబ్సిడీ ఇస్తూ సోలార్ సిస్టమ్‌ను అందజేసేందుకు ప్రధాన మంత్రి సూర్యోదయ్ యోజన పథకాన్ని తీసుకు వచ్చిం దన్నారు. ఈ పథకం కింద రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకునే కుటుంబాలకు రూ.78వేల వరకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ అందించనుంది. నర్సంపేటలోని ఈ పథకాన్ని ఆవిష్కరించారు. భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపల్లి నరసింహరాములు, నర్సంపేట బీజెపి పట్టణ అధ్యక్షులు బాల్నె జగన్, బీజెపి సీనియర్ నాయకులు శీలం సత్యనారాయణ, యువ మోర్చా పట్టణ అధ్యక్షులు గూడూరు నాయకులు శీలం సత్యనారాయణ, యువ మోర్చా పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్, ప్రధాన కార్యదర్శి ఠాకూర్ విజయ్‌సింగ్, బూత్ అధ్యక్షులు రమేష్ పాండే, చేను నరేష్, శక్తి కేంద్ర ఇంచార్జి ఠాకూర్ శివాంజనే యసింగ్, తపాల సిబ్బంది పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన రాణాప్రతాప్‌రెడ్డి

*నల్లబెల్లి, మార్చి 1, (ప్రభాతవార్త)*



మండలంలోని కొండాయిల్‌పల్లి గ్రామానికి చెందిన పెంతల కవిత-చంద్రారెడ్డి దంపతుల కుమారుడు విష్ణు-కీర్తనల వివాహ వేడుకల్లో నర్సంపేట నియోజకవర్గ బిజెపి నాయకులు డా.గోగుల రాణాప్రతాప్‌రెడ్డి హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల బిజెపి నాయకులు తడక వినయ్, సుధగాని ప్రమోద్, విఘ్నేష్, కడియాల విజయ్, ఆవునూరి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## మానవ మనుగడ కోసం మొక్కలను పెంచాలి

*దుగ్గొండి, మార్చి 1, (ప్రభాతవార్త)*



మానవ మనుగడ కోసం ప్రతి ఒక్కరు మొక్కలను పెంచాలని ఎంపిడివో అరుంధతి అన్నారు. మండలంలోని పీజీతండా చాపలబండ, మదిరె, అడవిరంగాపురం గ్రామాల్లో గురువారం గ్రామపంచాయతీ రికార్డులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీలో రికార్డులు పూర్తి స్థాయిలో రాయాలన్నారు. అనంతరం సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతిలో ఎంత మంది సిబ్బంది పనిచేస్తున్నారని అడిగారు. వన సేవకులు మొక్కలను చావకుండా చూసుకోవాలన్నారు. రాబోయే వర్షాకాలంలో ప్రతి రైతుకు మొక్కలను అందేవిధంగా చేయాలన్నారు. గ్రామపంచాయతీలో సిబ్బంది పారిశుద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అనంతరం డంపింగ్ యార్డు, స్మశాన వాటికలను పరిశీలించారు. అనంతరం ఎంపిడివోను శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పృద్విరాజ్, స్రవంతి, ఎస్‌కే.యాస్మిన్, సుమలత తదితరులు ఉన్నారు.



# ఎస్సీ వర్గీకరణ మాదిగ అమరవీరుల త్యాగాలు బిజెపి పార్టీతోనే సాధ్యం

*నర్సంపేట, మార్చి 1, (ప్రభాతవార్త)*

ఎస్సీ వర్గీకరణ మాదిగ అమరవీరుల త్యాగాలు బిజెపి పార్టీతోనే సాధ్యమని మహాజన సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు దళితరత్న కల్లెపెల్లి ప్రణయ్‌దీప్‌మాదిగ అన్నారు. శుక్రవారం అంబేద్కర్ సెంటర్లో ఎంఆర్‌పిఎస్-ఎంఎస్‌పి ఉద్యమ పార్టీ ఆధ్వర్యంలో మాదిగ ప్రజా యుద్ధ అమరవీరులకు పూలమాలలతో ఘనంగా నివాళ్లర్పించారు. కార్యక్రమానికి సభాధ్యక్షులుగా చింతం సిద్దూ(ఎంఎస్ఎఫ్) వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ మాదిగ అమరవీరుల ఆశయాలు బిజెపి పార్టీతోనే సాధ్యమని, మూడు దశాబ్దాల ఎంఆర్‌పిఎస్ దండోరా ఉద్యమ చరిత్రలో ఎన్నో అలుపెరుగని పోరాట ఘట్టాలు. ధర్నాలు, రాస్తారోకోలు, దిగ్బంధనలు ముట్టడిలు బందులు నిరాహార దీక్షలు అమరణ దీక్షలతో పాటు విరోచితమైన మిలిటెంట్ పోరాటాలు రూపాలు వీటన్నింటిని మించి ఉద్యమానికి ఊపిరిచ్చిన అమరవీరుల త్యాగాలు వాటి వలన ఉద్యమం అనేక సత్ఫలితాలను ఇచ్చిందన్నారు. అయినా ఉద్యమానికి తప్పని ఆటుపోట్లు ఉద్యమ నాయకత్వంపై ప్రభుత్వాలు పెట్టిన అనేక నిర్బంధాలు అణిచివేతలు కుట్రలు ఎన్నో అవరోదాలు వచ్చిన మొక్కవోని దీక్షతో నెలకు కొట్టిన బంతిలా ఉద్యమంపైకి ఎగసి పడింది. తప్పు ఎక్కడ వెనక్కి తగ్గలేదు. ఉద్యమకారుల్ని ప్రభుత్వం అరెస్టు చేసి జైల్లోని బంధిస్తే కొన్ని



రోజుల తర్వాత అయినా తిరిగి ఇంటికి వచ్చారు కానీ వర్గీకరణ సాధన ఉద్యమ ఊపిరిగా భావించి తిరిగిరాని లోకాలకు వెళ్లిన అమరవీరులు ఎంతమంది.. వారి తాయగాలు అజారామారం ఇది మన చరిత్ర మహోన్నతమైనది. చరిత్ర మాదిగల చరిత్ర 1994 నుండి 2023 వరకు 29 సంవత్సరాలకు పైగా నడుస్తున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎంఆర్‌పిఎస్ దండోరా ఉద్యమంలో తెల్ల బండ రవి ప్రభాకర్ నుండి మొదలుకొని చిర్ర నాగేశ్వరరావు, మీరా సాహెబ్ సురేందర్ మాదిగ, దామోదర్‌మాదిగ, మహేష్‌మాదిగతో పాటు సకినాల భారతిమాదిగ, పెద్దాడప్పు ప్రకాష్‌రావుమాదిగ, రాజన్నమాదిగ, నకరికంటి యాకయ్యమాదిగ, వేల్పుల వీరన్న, పాముల సుబ్బయ్యమాదిగ, ఎంతో మంది వీరులు నెలకొరిగారు. ఇలాంటి ఉద్యమ చరిత్ర కలిగిన ఎమార్పీఎస్ మాదిగ దండోరా 30 సంవత్సరాలు ఉద్యమాన్ని నవంబర్ 11న 20053 విశ్వరూప మహాసభ హైదరాబాద్‌లో లక్షలాధిమంది మాదిగ ఉపకులాల ప్రజలతో జరిగిన మీటింగులకు దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడి కారు వచ్చి దండోరా దళపతి మందకృష్ణమాదిగ, ఉపకులాల ప్రజలకు జరుగుతున్న అన్యాయాల పట్ల సుధీర్ఘంగా వివరించడంతో దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడి మాదిగ ఉపకులాల ప్రజల పట్ల నేను మీకు అండగా ఉంటాను అంటూ వాగ్దానం చేసిన మోడి ఒక అడుగు ముందుకేసి కేంద్ర క్యాబినెట్ సెక్రటరీ హోదాలో ఒక కమిటీ వేయడం జరిగిందన్నారు. వర్గీకరణ సుప్రీం కోర్టులో ఫిబ్రవరి 678 తేదిలలో సుప్రీం కోర్టులో కూడా నిపించడం జరిగింది. ఎస్సీ వర్గీకరణ ఉపకులాల పైన సుప్రీంకోర్టులో కూడా విన్నవించడం జరిగిందన్నారు. ఎస్సీ వర్గీకరణ ఉపకులాలపైన సుప్రీం కోర్టు తీర్పుకు దగ్గరలో ఉందన్నారు. ఎస్సీ వర్గీకరణ బిజెపి పార్టీతోనే సాధ్యం వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు మాదిగ ఉపకులాల ప్రజలు బిజెపి పార్టీకే అండగా బిజెపి గెలుపు మాదిగ, ఉపకులాల మలుపు దండోరా దళపతి మందకృష్ణమాదిగ నాయకత్వంలో ప్రతి ఎంపి నియోజకవర్గ స్థాయిలో సదస్సులు జరుగుతా యన్నారు. ఈ నెల 7న వరంగల్ పార్లమెంట్ సమావేశం విజయవంతం చేయాలన్నారు. ఉద్యమ ప్రతినిధులు బోయిని నారాయణ జంబో వేల్పుల సురేష్, దామెర సుధాకర్, శ్రీనివాస్, ఆవారి, ఉప్పన్న, రాములు, సదానందం, రజిత, అనిత, రాజు, రవి, పద్మ, విజయ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాపై పోలీసుల ఉక్కుపాదం

**-ఒకేరోజు 9ట్రాక్టర్లు, రెండు భారీ వాహనాల పట్టివేత**

**-స్మగ్లర్లకు దడపుట్టిస్తున్న దాడులు**

**-పూర్తిస్థాయిలో అడ్డుకోవాలని ప్రజల విజ్ఞప్తి**



*చిట్యాల, మార్చి 1, ప్రభాతవార్త*

మండలంలోని కాల్వపల్లి గ్రామ శివారు మానేరువాగు, వెంచరామి శివారు మానేరు వాగు ఇసుక రవాణా అక్రమదారులకు అడ్డాలుగా మారాయి. ఇక్కడి నుండి నిత్యం ఇసుక వందలాది ట్రాక్టర్లతో అక్రమ రవాణా మూడు పువ్వులు ఆరు కాయలుగా లక్షల్లో వ్యాపారం జరుగుతుందని సమీప గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. అయితే గతంలో ఇసుక టెండర్ల ప్రక్రియ ముగియడంతో అక్రమార్కులు ఇసుక అక్రమ వ్యాపారంపై కన్నేసి అడ్డదారుల్లో వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారనే ఆరోపనలు వ్యక్తం అవుతున్నాయి. ఈనేపథ్యంలో సిఐ వేణుచందర్ ఆధ్వర్యంలో గత నాలుగు రోజుల క్రితం పోలీసులు తెల్లవారుజామున మానేరు ప్రాంత పరివాహక ప్రాంతాలలో మూకుమ్మడి దాడులకు దిగారు. దాడుల సందర్భంగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా స్మగ్లర్లు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న 9ట్రాక్టర్‌లను, టిప్పర్,ల ఆరీని పట్టుకొని 13మంది డ్రైవర్లు, ఓనర్లపై కేసులు నమోదు చేసి అక్రమార్కుల గుండెల్లో గుబులు రేపారు. అంతకముందు ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో ట్రెంచ్‌లు ఏర్పాటు చేశారు. దీంతో కొంతమేరకు అక్రమ వ్యాపారం దందా తగ్గుముఖం పట్టిందని,అ యితే ఇటీవల జరిగిన పూరేడు గుట్ట సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా పోలీసులు ఏర్పాటు చేసిన ట్రెంచ్‌లను ప్రయాణీకులు పూడ్చివేయడంతో తిరిగి అదే తంతు కొనసాగిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పోలీసులు నిర్వహించిన దాడులతో కొంతమేరకైనా అక్రమ ఇసుక రవానా దందా అదుపు అవుతుందా లేదా అనే అనుమానాలు వ్యక్తంత అవుతున్నాయి. అక్రమదందాకు రేగొండ మండలం పలు గ్రామాల నుండి నిత్యం కొనసాగుతుందని మహిలలు ఆరోపణలు గుప్పిస్తున్నారు. మండలంలోని నవాబుపేట గ్రామశివారు చలివాగు నుండి రాత్రి వేలల్లో నిత్యం అక్రమ దందా కొనసాగుతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రాత్రివేళల్లో ఇసుకదందా కొనసాగడంతో వాహనాల శబ్దాలకు నిద్రపట్టడం లేదని, ఇండ్లపై దుమ్ము, ధూళి కణాలు ప్రవేశిస్తున్నాయని మండిపడుతున్నారు. పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి ఇసుక అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘాపెట్టి అక్రమ రవాణా అడ్డుకోవాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఐదు రోజుల క్రితం జరిగిన దాడుల తరహాలోనే మరిన్ని దాడులు జరిపి అక్రమ ఇసుక రవాణానికి అడ్డుకట్ట వేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. అక్రమ ఇసుక రవాణాను అరికట్టడంలో మైనింగ్ అధికారులు పూర్తిగా వైపల్యం చెందారని గ్రామాల ప్రజలు ఆరోపణలు గుప్పిస్తున్నారు. పోలీస్, మైనింగ్, అటవీశాఖ అధికారులు సంయుక్తంగా దాడులు జరిపి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.




## తాసీల్దార్‌గా ఖాజా మోయినోద్దిన్ బాధ్యతల స్వీకరణ

*చిట్యాల, మార్చి 1, ప్రభాతవార్త*



చిట్యాల మండల తహశీల్దార్‌గా ఎండి ఖాజా మోయినోద్దిన్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గత 15రోజుల క్రితం ఇక్కడ పనిచేసిన తాసీల్దార్ ప్రహ్లాద్ ఏటూరునాగారం మండలానికి బదిలీ అయ్యారు. గతంలో అక్కడ పనిచేసిన ఎండి ఖాజా మోయినోద్దిన్‌ను చిట్యాల తాసీల్దార్‌గా నియిమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు ఆయన శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా వచ్చిన తాసీల్దార్‌ను డిప్యూటీ తాసీల్దార్ శివతేజ, ఆర్ఐ రాజు, జూనియర్ అసిస్టెంట్ ప్రేమ్‌కుమార్, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు.

## కేటీఆర్‌కు స్వాగతం పలికిన బిఆర్ఎస్ శ్రేణులు

*రేగొండ, మార్చి 1, ప్రభాతవార్త*



కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బిజేపి నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టేందుకు మేడిగడ్డకు వెళ్తున్న కేటిఆర్‌కు మండలంలోని బిఆర్ఎస్ శ్రేణులు స్వాగతం పలికారు. శుక్రవారం ఛలో మేడిగడ్డ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మాజీమంత్రి, ఎమ్మెల్యే కేటిఆర్, టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు నాయకులతో కలిసి మేడగడ్డకు వెళ్తుండగా మండలకేంద్రంలో గోరికొత్తపల్లి, రేగొండ మండలాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు వారికి స్వాగతం పలికారు. బిఆర్ఎస్ శ్రేణులను చూసి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డితో కలిసి కేటిఆర్ అభివందనం చేశారు. అనంతరం కొంతమంది నేతలు మేడిగడ్డకు తరలి వెల్లారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్, మటిక సంతోష్, నాయకులు పాతపెల్లి సంతోష్, అమ్ముల రాజయ్య, కానుగంటి శ్రీనివాస్, రఘుసాల తిరుపతి రావు, ఎండి హమీదన, సూదరబోయిన విష్ణు, లెంకల రాజిరెడ్డి, ఈర్ల సదానందం, సుర నర్సింగరావు, కొల్లురి రాజేశ్వరరావు, ప్రశాంతరావు, గౌస్ పాషా, తడక శ్రీకాంత్ గౌడ్, అంబాల చందు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు ఉద్యోగాలు సాధించిన రేపాక గ్రామ యువకుడు

*రేగొండ, మార్చి 1, ప్రభాతవార్త*



ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో పట్టుదలతో చదివి ఒకేసారి రెండు ఉద్యోగాలు సాధించాడు యువకుడు. మండలంలోని రేపాక గ్రామానికి చెందిన కొంగొండ ఐలుకొమురయ్య-లక్ష్మి దంపతుల ప్రథమ పుత్రుడు రాజమౌళికి ఇటీవల విడుదలైన గురుకుల జేఎల్‌లో రాష్ట్ర స్థాయిలో, పీజీటీ ఫలితాలలో ఇంగ్లీష్ విబాగంలో రాష్ట్ర స్తాయిలో 22ర్యాంకులను సాధించి అధ్యాపకుడిగా ఎంపికయ్యారు. గత కొన్ని సంవత్సరాలుగా వివిధ ప్రయివేట్ కళశాలలో పనిచేస్తున్న రాజమౌళి ప్రస్తుతం కరీంనగర్‌లోని నారాయణ జూనియర్ కళాశాలలో బోధన చేస్తున్నారు, ఒకేసారి జేఎల్, పీజీటీ ఉద్యోగాలు రావడంతో అతని తల్లి దండ్రులు సంతోషం వ్యక్తం చేయడంతో పాటు గ్రామస్తులు అభినందిస్తున్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన జిఎస్ఆర్

*రేగొండ, మార్చి 1, ప్రభాతవార్త*



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మృతురాలి కుటుంబాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరామర్శించారు. గోరుకొత్తపల్లి మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చెందిన వార్డుసభ్యులు చిరుపోతుల రాజు భార్య రమ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. శుక్రవారం మృతురాలి కుటుంబాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరామర్శించి ఓదార్చారు. మృతురాలి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ధైర్యంగా ఉండాలని, వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వారివెంట కాంగ్రెస్ నాయకులు చిగురుమామిడి కుమారస్వామి, బోయిని కుమార స్వామి, నాద్రే రాజయ్య, సుర సంపత్ తదితరులు ఉన్నారు.

## స్నేహ ట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.20వేల ఆర్థిక సహాయం

*గణపురం, మార్చి 1, ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన ఎడ్ల సుదర్శన్ రెడ్డి అనారోగ్యంతో గురువారం సాయంత్రం మరణించారు. మృతుడి కుటుంబ సభ్యులకు స్నేహ ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు పరామర్శించి అసోసియేషన్ నుండి సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులకు రూ. 20వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో గణపురం స్నేహ ట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ల్యాదళ్ల సమ్మయ్య గౌడ్, పొట్ల సురేష్, కొమ్మర శ్రీనివాస్ రెడ్డి, కసిరెడ్డి వెంకటరమణా రెడ్డి, గోరంట్ల ప్రశాంత్, మోటపోతుల చందర్ గౌడ్, ల్యాదల్ల సుధాకర్, చింతనిప్పుల మధు, గుర్రం తిరుపతి గౌడ్, పల్లె పరమేష్ గౌడ్, పచ్చిమట్ల స్వామి, పుప్పల సదయ్యులు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## తపాల శాఖ ద్వారా ప్రధానమంత్రి సూర్యగర్ ముఫ్త్ బిజిలీ యోజన

*గణపురం, మార్చి 1, ప్రభాతవార్త*



ప్రధానమంత్రి సూర్యగర్ ముఫ్త్ బిజిలి యోజన లబ్దిదారుల ఎంపిక బాధ్యతలు కేంద్ర ప్రభుత్వం తపాలా శాఖకు అప్పగించిందని భూపాలపల్లి సబ్ డివిజన్ ఇన్స్‌పెక్టర్ పి.రామకృష్ణ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈస్కీమ్‌తో దేశ వ్యాప్తంగా ఇండ్లకు సోలార్ రూఫ్ ప్లాంట్లను 40శాతం సబ్సిడీతో నిర్మించి నెలకు 300యూనిట్ల వరకు ఉచితంగా సౌర విద్యుత్ అందించడమే ఈపథకం ఉద్దేశ్యం అని అన్నారు. రోజురోజుకు పెరిగిపోతున్న కాలుష్యాన్ని తగ్గించడానికి సహజ వనరులను కాపాడడంపై దృష్టి సారించిందన్నారు. ఈపథకం ద్వారా దేశంలో కోటి ఇండ్ల పైకప్పులపై సోలార్ ప్లేట్లను అమర్చుతారన్నారు. వినియోగం మరింత విస్తరించి సామాన్య ప్రజలపై కరెంటు ఛార్జీల భారం తగ్గుతుందన్నారు. ఈపథకం వల్ల ప్రభుత్వానికి ఏడాదికి రూపాయలు 75వేల కోట్ల విద్యుత్ ఖర్చు ఆదా అవుతుందని, తపాలా శాఖ సిబ్బంది సహకారంతో ఈపథకం లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ప్రజలు ప్రస్తుత తమ విద్యుత్తు బిల్లు సిబ్బందికి అందిస్తే అవివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామన్నారు. పథకానికి అత్యధిక సంఖ్యలో నమోదు చేస్తారన్నారు. పథకానికి అత్యధిక సంఖ్యలో నమోదు చేసుకోవాలని రామకృష్ణ తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

*గణపురం, మార్చి 1, ప్రభాతవార్త*

గణపురం మండలంలోని బుద్ధారం గ్రామం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ అర్చకులు శేషం అండాలు శేషాచార్యుల కుమారుడు సాయి పవన్-రమ్యశ్రీల వివాహనికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరివెంట వైస్ ఎంపిపి విడిదినేని అశోక్, మాజీ జడ్పీటీసీ ముత్యాల రాజయ్య, కాల్వ రాంరెడ్డి, సాయిబాబా దేవాలయ అర్చకులు వినయ్ తదితరులు హజరయ్యారు.



# డబ్ల్యూటిఒ నుండి భారత్ వైదొలగాలి

## -ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకన్న



మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మార్చి1,ప్రభాతవార్త

కేంద్ర బిజెపి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామిలను వెంటనే నెరవేర్చాలని అదేవిధంగా డబ్ల్యూటిఒ నుండి భారత్ వైదొలగాలని అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక భట్టు అంజయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్చి 14న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. చారిత్రాత్మక రైతాంగ పోరాట ఫలితంగా మోడి సర్కార్ రైతాంగానికి క్షమాపణ చెప్పి రైతాంగ సమస్యలు పరిష్కరిస్తానని హామి ఇచ్చి ఆరు నెలలు గడిచినా అమలు చేయకపోవడంతో రైతులు మళ్లీ రోడ్డెక్కాల్సి వచ్చిందన్నారు. శాంతియుతంగా ధర్నా చేస్తున్న రైతులపై బాష్పవాయు గోళాలతో దాడులు చేసి రైతు మరణానికి కారణమయ్యారన్నారు. వెంటనే సదరు రైతుకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. ఢిల్లీలో జరిగే బహిరంగ సభకు లక్షలాది మంది రైతులు కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు నందగిరి వెంకటేశ్వర్లు, సక్రు, ఎస్.కె బాబు, ఆలకుంట్ల సాయిలు, చింత వెంకన్న, లింగన్న, చిర్ర యాకన్న, తొకల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు

మరిపెడ,మార్చి1,ప్రభాతవార్త



0నుండి 5సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలని ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటి కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆవరణలో ఈ నెల 3న నిర్వహించే పల్స్‌పోలియోపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ భారీ ర్యాలీ మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యవంతులుగా ఉండేందుకు పల్స్‌పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలన్నారు. మండలంలో సుమారు 72వేల మంది పిల్లలు ఉన్నారన్నారు. మొత్తం 34బూత్‌లు ఏర్పాటు చేసి అంగన్వాడి కేంద్రాలలో, గ్రామపంచాయతీలలో, బస్టాండ్‌లలో మొబైల్‌టీంతో 3వ తేదీన ఉదయం 7గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. ఆ రోజు అందుబాటులో లేనివారు 4వ తేదీన వైద్యసిబ్బంది ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు స్వామి, సాయిశ్రీ, సిరి, ఝాన్సీ, తరని, సూపర్‌వైజర్లు కృష్ణ, శోభ, లక్ష్మి, ఏఎన్‌ఎంలు మోహినమ్మ, ఝాన్సీ, కీర్తి, రాములమ్మ, రోజామణి, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

గార్ల, మార్చి1 ప్రభాతవార్త:

దినదినం పెరిగిపోతున్న వికలాంగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని న్యూడెమక్రసీ మండల కార్యదర్శి జి.సక్రు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధఙ పెద్ద,చిన్నకిష్టాపురం, సత్యనారాయణపురం పంచాయితీల వికలాంగుల సంఘం ఆద్వర్యంలో చిన్నకిష్టాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సమయంలో వాగ్దానాలకే పరిమితం అవుతు వికలాంగుల హక్కులు, సమస్యలను సాధించుకోలేక యేండ్లు గడుస్తు, మారుతున్న ప్రభుత్వాలు పరిష్కరించండం లేదన్నారు. వికలాంగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, నెలవారి పిన్షన్ మొత్తాన్ని పెంచాలని, ఉపాధిహామీలో పనులు కల్పించాలని, మూడు చక్రాల చార్జింగ్ బండ్లు ప్రతిఒక్కరికి అందించాలని డిమాండ్ చేశారు. ఇంటివద్దనే ఉంటు కదలలేని వారికి ఇంటివద్దకే వైద్యసిబ్బంది వచ్చి రోగపరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేయాలన్నారు. రేషన్ కార్డుల అర్హతలతో సంబంధం లేకుండానే గృహలక్ష్మి, ఉచితవిద్యుత్, ఉచితబస్సు సౌకర్యం వంటి పథకాలలో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ వికలాంగుల కుటుంబాలకు సబ్సిడీలపై వ్యవసాయ శ్రాఖ ద్వారా ట్రాక్టర్లు, పనిముట్లు పరికరాలను అందించాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు ప్రత్యేక స్థానం కల్పించాలని, నామినేటేడ్ పదవులకు అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. దివ్యాంగులు నేతగాని ధర్మయ్య, గంగావత్ మాన్సింగ్, బాణోత్ కస్నా, కస్నాకుమార్, మోహన్, ఈరు, భద్రు, శంకర్, తదితరులున్నారు.

# పోలియో నిర్మూలనలో విధిగా భాగస్వాములు కావాలి

గార్ల, మార్చి1 ప్రభాతవార్త:



పోలీయో వ్యాధి చిన్నారులకు దరిదాపులకు రాకుండా ప్రతి చిన్నారికి రెండు పోలీయో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణంకు ప్రతి ఒక్కరు విధిగా భాగస్వాములు కావాలని నోడల్ వైద్యాధికారి డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ కోరారు. ఈనెల3 ఆదివారం నిర్వహించనున్న పల్స్‌పోలియో కార్యక్రమ విజయవంతం, మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పల్స్‌పోలియో అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిధులు ఎంపిపి బట్టు నాగరాజు, జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మి, వైస్‌ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్, లతో ఆయన పాల్గొని మాట్లాడారు. 0-5సంవత్సరాల పిల్లలకుతప్పకుండా పోలీయో చుక్కలు వేయించాలని, మండలంలో సుమారు 2వేలకు పైగా చిన్నారులు ఉన్నారని, ప్రతిఒక్కరు తీసుకునే విధంగా వైద్యఆరోగ్య శాఖ అధికారులు, వైద్యసిబ్బంది కృషి చేయాలని అన్నారు. ఆదివారం ఉదయం 7గం.ల నుండి సాయంత్రం 5గం.ల వరకు చుక్కల కార్యక్రమం నిర్వహించబడుతుందని, పోలీయో చుక్కలు అందని వారికి తదుపరి 2రోజులు ఇంటింటి సర్వే నిర్వహించి ప్రతిఒక్క చిన్నారికి అందేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఎంపిపి బట్టు నాగరాజు, జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మి, వైస్‌ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్, ఎంపిటిసిలు ధనియాకుల రాజకుమారి, మన్నెపల్లి సుగుణాదేవి, తహశీల్దార్ రవీందర్, ఎంపిడిఓ మంగమ్మ, ఎంపిఓ రజిని, విద్యాధికారి వీరభద్రం, ఉపాద్యాసంఘం నాయకులు, ఉపాద్యాయులు మాళోత్ శివ, వీరునాయక్, వైద్య, ఆరోగ్య అధికారులు, వైద్యసిబ్బంది, ఆశాలు, అంగన్‌వాడి, పంచాయితీ కార్యదర్శులు, తదితరులున్నారు.

# ఆర్థికంగా చేయూత నందించిన చిన్ననాటి తోటిస్నేహితులు

గార్ల, మార్చి1 ప్రభాతవార్త:

ఇటివల గుండెపోటుతో మరణించిన తోటి స్నేహితుడు గోపాలపురం శ్రీనివాసాచారి కుటుంబానికి బాల్యస్నేహితులు స్నేహాన్ని మరిచిపోకుండా కుటుంబానికి ఆర్థిక చేయూత అందించి అండగా నిలిచారు. మరణించిన బాల్యస్నేహితుడి నివాసంలో ఏర్పాటు చేసిన దశదిన కర్మలలో తనతోటి చదువుకున్న 10వ తరగతి 1988-89 పూర్వస్నేహితులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్బంగా కార్యక్రమంలో వస్తువు రూపంలో, కొంత నగదు రూపంలో ఆర్థిక సహాయం అందించినట్లు పూర్వవిద్యార్థులు తెలిపారు. మరణించిన మిత్రుడి కుటుంబానికి ధైర్యంగా ఉండాలని, భవిష్యత్‌లో స్నేహానికి గుర్తుగా ఆపదలో ఆదుకుంటు అండగా నిలుస్తామని భరోసా అందించారు. కంప్యూటరీకరణ సమాజంలో సొంతకుటుంబాలను ఆదుకోవడానికి, చూసుకోవడానికి తీరికచేసుకోలేక ఇబ్బంది పడుతున్న, మంచికి ముందుండి, ఆపదకు దూరంగా ఉంటున్న రోజులలో చిన్ననాడు చదువుకున్న పూర్వస్నేహితులు స్నేహాన్ని మరిచిపోకుండా ఆపదలో అండగా నిలవడం అభినందనీయమని పలువురు స్నేహాన్ని, స్నేహితులను అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. తోటిస్నేహితులు పిడమర్తి ప్రసాద్, కత్తికుమార్, తెల్లబోయిన వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

మరిపెడ,మార్చి1,ప్రభాతవార్త



పురుషులతో సమానంగా స్త్రీలు అన్ని రంగాలలో రాణించాలని మరిపెడ సెక్టార్ సూపర్‌వైజర్ వి.రాజ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటి పరిధిలోని సీతారాంపురం 1 అంగన్వాడి కేంద్రంలో ఈ నెల 8న నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా గర్భిణీలకు, బాలింతలకు నేటి సమాజంలో మహిళలపై జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, హత్యలు, కిడ్నాప్లు, హింసలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మహిళలకు ఎలాంటి ఆపద వచ్చినా వెంటనే 100 గాని పోలీస్ అధికారులకు గాని సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ కొంపల్లి రేణుక, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

కురవి,మార్చి1,ప్రభాతవార్త



మండలంలోని కురవి జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయుడు బి వి ప్రసాద్ తన తల్లి వీరమ్మ జ్ఞాపకార్థం పదొవ తరగతి చదువుతున్న 55మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు అభినందించారు. విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు పేరు తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.డి వాహిద్, ఉపాధ్యాయులు బొందిలి వెంకన్న, మల్లికార్జునరావు, చారి, విజయరాజ్, విజయలక్ష్మి, వెంకటేశ్వర్లు, కుమారస్వామి, జ్యోతి, శ్రీధర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎంపిపి నాగరాజకు ఘనసన్మానం

గార్ల, మార్చి1 ప్రభాతవార్త:

నూతనంగా ఎంపికైన మండల పరిషత్ అద్యక్షులు బట్టు నాగరాజును ప్రజాప్రతినిధులు, మండల అధికారులు ఘనంగా సన్మాంచారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఎంపిపి చాంబర్‌లో జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మి, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొని పుష్పగుచ్చాలు అందించి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపి అభినదించారు. ఈసందర్బంగా ఎంపిపి బట్టునాగరాజు మాట్లాడుతు మండలంలో ప్రజాసమస్యలను పరిష్కరించడమే కాకుండా మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ప్రజాసమస్యలను క్షేత్రస్థాయిలో సందర్శించి పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసిలు ధనియాకుల రాజకుమారి, మన్నెపల్లి సుగుణాదేవి, ఎంపిడిఓ మంగమ్మ, ఎంపిఓ రజిని, ఏఈ కిషోర్‌కుమార్, పంచాయితీ కార్యదర్శులు, సిబ్బంది, టిటిఎఫ్ రాష్ట్ర గౌరవఅద్యక్షులు మాళోత్ శివ, నాయకులు ఈరు, తదితరులున్నారు.



# కాన్వాయ్‌లో పేలిన బస్సు టైర్, ఉలిక్కిపడిన నాయకులు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ అన్నారం బ్యారేజీలపై ప్రభుత్వం చేస్తున్న ఆరోపణల్లో వాస్తవాలను ప్రజలకు వివరించేందుకు గాను బీఆర్ఎస్ సిద్ధమైంది. ఈనేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో కేటీఆర్ ప్రెస్‌మీట్ నిర్వహించారు. అనంతరం తెలంగాణ భవన్ నుంచి తలపెట్టిన బీఆర్ఎస్ ర్యాలీగా మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు నేతృత్వంలో పార్టీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇతర ముఖ్యనాయకులు ప్రత్యేక బస్సుల ద్వారా మేడిగడ్డకు బయల్దేరారు. ఈసందర్భంగా మేడగడ్డకు బయలుదేరిన కాన్వాయ్ బీబీనగర్, భువనగిరి మీదుగా ఉమ్మడి జిల్లా ముఖ ద్వారమైన జనగామ మండలం పెంబర్తి కాకతీయ కళాతోరణం వద్దకు చేరుకోగా స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి బీఆర్ఎస్ నేత కేటీఆర్‌కు ఘనస్వాగతం పలికారు. అదేవిధంగా నెల్లుట్ల బైపాస్ వద్ద ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కేటీఆర్‌కు స్వాగతం పలుకుతూ పుష్పగుచ్ఛం అందచేశారు. కేటీఆర్ బస్సు దిగి నాయకులు, కార్యకర్తలకు అభిమానులకు ఈ సందర్భంగా అభివాదం తెలియచేశారు. ఆయా నియోజకవర్గాల నుంచి పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చారు. అనంతరం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ మేడిగడ్డ విషయంలో ప్రజలకు వాస్తవాలు తెలియచేయడంతోపాటు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఈసందర్భంగా పిలుపునిచ్చారు.



-కాన్వాయ్‌లో పేలిన బస్సు టైర్..:

మేడిగడ్డ పర్యటనలో భాగంగా జనగామ పరిధి నెల్లుట్ల-యశ్వంతాపూర్ మధ్య బీఆర్ఎస్ బృందం కాన్వాయ్‌లోని ఓ బస్సు టైరు పేలడంతో ప్రమాదం తప్పింది. ఈ బస్సులో మాజీ ఎమ్మెల్యేలు, హైదరాబాద్‌కు చెందిన మీడియా ప్రతినిధులు ఉన్నారు. బస్సు టైర్ పేలి పెద్దశబ్దం రావడంతో బస్సులో ఉన్నవారంతా ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. దీంతో ఆ బస్సును అక్కడే నిలిపివేసి అందులో ప్రయాణిస్తున్న నాయకులు



ఇతర బస్సులు, కార్లలో అక్కడినుంచి వెళ్లిపోగా టైరు మార్చిన తరువాత బస్సు అక్కడినుంచి తరలివెళ్లింది.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

## రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన బిఆర్ఎస్

## మంత్రి దనసరి అనసూయసీతక్క

కొత్తగూడ మార్చి 1 ప్రభాతవార్త

ప్రజల సంక్షేమంకోసం పరితపించి పనిచేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పంచాయితీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం కొత్తగూడ శివారు గాంధీనగర్‌లో, వేలుబెల్లి గ్రామపంచాయితీలోని పోలారం గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణాలకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొత్తగూడ, గంగారం మండలాలకు రూ.12 కోట్లతో సిసి రోడ్లు వేయడం జరుగుతుందని అన్నారు. గత బిఆర్ఎస్ పార్టీపాలనలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసి ప్రజలకు భారం చేసిందన్నారు. అధికారులు ప్రతి పనిని నాణ్యతగా చేయించాలని కాంట్రాక్టర్లకు కొమ్ముకాస్తే చర్యలు ఉంటాయిని అన్నారు.

అధికారులతో మంత్రి సమీక్ష...

అధికారులు ప్రజా సంక్షేమాన్ని, అభివృద్ధిని విస్మరించి పని చేస్తే క్షమించేదిలేదని మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతువేదికలో అధికారులతో మంత్రి సమిక్ష నిర్వహించారు. ములుగు నియోజకవర్గ పరిధిలో ఉన్న గంగారం, కొత్తగూడ మండలాలు మహబూబాబాద్ జిల్లా పరిధిలో ఉన్నందున అభివృద్ధి పట్ల ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వెనకబడ్డ మండలాలకు చెందిన ప్రజలు అబివృద్ధి చెందాలంటే వారి సమస్యలు అధికారుల దృష్టికి రాగానే వెంటనే స్పందించి పరిష్కారానికి కృషిచేసి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. అధికారులు మానత్వంచూపుతూ పనిచేసేవిధంగా ఉండాలని అన్నారు. జిల్లా అధికారులు ప్రతి 15రోజులకొకసారి మండల అధికారలుతో సమీక్షా సమావేశాలు నిర్వహించి ప్రజల సమస్యలను ఏవిధంగా పరిష్కరించాలో ఆలోచన చేయాలని కోరారు. ముఖ్యంగా ఎండకాలం మంచినీటి సమస్యలు లేకుండా చూడాలని, ఉపాధిహామి పనులకు వెళ్లె కూలీలు వడదెబ్బకు గురికాకుండా



తగు జాగ్రత్తలు సూచించాలని తెలిపారు. బావురుగొండలో విద్యుత్ ఎస్ఈ నరేష్ ఆద్వర్యంలో 200 యూనిట్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, అలాగే 500 లకే గ్యాస్ సిలేండర్ ఇవ్వడం జరుగుతందని ప్రతి పథకం ప్రజలకు చేరాలంటే అధికారులు పనిచేస్తేనే వారికి చేరుతాయని అన్నారు.

జూనియర్ కళాశాల అద్యాపకుల వినతి....

జిల్లా లోని కొత్తగూడ, గంగారం, బయ్యారం, గార్ల ఏజెన్సీ మండలాలలో పనిచేస్తున్న రెగ్యులర్ అయిన జూనియర్ కళాశాల అధ్యాపకులకు ఎహెచ్ఆర్ఏ చెల్లింపులకు చర్యలు తీసుకోవాలని లెక్చరర్లు మంత్రి సీతక్కకు విన్నవించారు. ఈమేరకు వినతిపత్రం అందజేసారు. జిల్లాలోని ట్రెజరీ అధికారులు తమ హెచ్ఆర్ఏ బిల్లులను అనుమతించడం లేదన్నారు. రాష్ట్రంలోని మిగతా అన్ని ఏజెన్సీ మండలాలలో పనిచేస్తున్న ఉద్యోగులకు అందరికీ హెచ్ఆర్ఏ ఇస్తున్నారని కేవలం మహబూబాబాద్ జిల్లాలోని కొత్తగా నియమితులైన మే 2023 అధ్యాపకులకు మాత్రమే ఇవ్వడం లేదని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఇదే విషయమై జిల్లా కలెక్టర్‌కు జనవరి 22వ తేదీన ప్రజావాణి కార్యక్రమంలో కలిసి విన్నవించడం జరిగిందని మంత్రి సీతక్క కు తెలుపగా స్పందిచి పరిష్కరిస్తాననీ అలవెన్స్ వచ్చేవిధంగా చూస్తానని అన్నారు.

# జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

కేసముద్రంరూరల్, మార్చి 1, ప్రభాతవార్త

ఈ నెల 3నుండి 5వరకు ఖమ్మంలో జరిగే జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ(ఎం.ఎల్), ప్రజాపంథ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. శుక్రవారం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు పెరుగుతున్న ఫాసిస్టు పొకడలను ఎదుర్కొవడానికి విప్లవ ప్రజాస్వామిక వాదుల ఏకీకరణ అవసరమని అందులో భాగంగా సిపిఐ(ఎం.ఎల్) ప్రజాపంద, సిపిఐ.ఎంఎల్ సంస్థలు ఒకటిగా ఏర్పడనున్నాయన్నారు. మోడీ సర్కార్ అనుసరిస్తున్న ఆర్థిక, రాజకీయ, సామాజిక విధానాలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమ కర్తవ్యాలను తీసుకొవడానికి నిర్వహించే జాతీయ ఐక్యత సభలో ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కె.భాస్కర్‌రెడ్డి, పైండ్ల యాకయ్య, ఆవుల కట్టయ్య, పి.వై.ఎల్ నాయకులు గంగరాజు తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## నూతన ఎస్పీగా కెకన్ సుధీర్ రాంనాథ్

మహబూబాబాద్, మార్చి 1, ప్రభాతవార్త



జిల్లాకు నూతన ఎస్పీగా కెకన్ సుదీర్ రాంనాథ్ విదుల్లోకి రానున్నారు. కాగ మహబాద్ ఎస్పీగా ఇప్పటికి వరకు విధులు నిర్వహించిన పాటిల్ సన్‌గ్రామ్ సింగ్ గణపత్రావ్ బదిలిపై మంచిర్యాల జిల్లాకు వెళ్ళగా, మంచిర్యాల జిల్లా నుండి బదిలిపై మహబాద్ ఎస్పీగా విధుల్లో చేరనున్నట్లు విశ్వసనీయ సమాచారం

## గంగారం ఎస్ఐగా రవికుమార్

గంగారం, మార్చి 1, ప్రభాతవార్త



గంగారం నూతన ఎస్ఐగా బదిలీపై వచ్చిన రవికుమార్ శుక్రవారం భాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఎస్ఐగా పని చేసిన దిలీప్ కొత్తగూడ పిఎస్‌కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో రవికుమార్ బదిలీపై వచ్చారు. కాగా శుక్రవారం రవికుమార్ విధుల్లో చేరారు.


## గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

కేసముద్రం రూరల్, మార్చి1, ప్రభాతవార్త

గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని మండలంలోని పెనుగొండ ఎంపిటిసి దుబాకుల వెంకన్న అన్నారు. శుక్రవారం గ్రామంలో పలు సిసిరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం గ్రామ ప్రత్యేక అధికారి కాలేరు యాదగిరితో కలసి ఆయన మాట్లాడుతూ ఎన్ఆర్ఈజిఎస్ నిధుల నుండి సిసిరోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. అభివృద్ధికి గ్రామ ప్రజలందరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నలక్ష్మయ్య, మల్లయ్య, నాగముని, లింగయ్య, ఐలయ్య, శ్యాములు, ఉప్పలయ్య, బాలు, గట్టు మల్లయ్య, నాగరాజు, శ్రీను, రమేష్, కైలాసం తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల భాధతో యువకుడు ఆత్మహత్య

కొత్తగూడ మార్చి 1 ప్రభాతవార్త



అప్పుల బాధ తట్టుకోలేక యువకుడు సిరిగిరి జంపయ్య(25) మృతి చెందిన సంఘటన వ గాంధీనగర్ గ్రామంలో శుక్రవారం జరుగింది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి .నిరుపేద కుటుంబానికి చెందిన బుడిగ జంగాల కులానికి చెందిన సిరిగిరి జంపయ్య కు ఇటీవల పెళ్ళి జరిగిందని భార్య కుమారి జంపయ్య వారు ఆస్తులు పంచకోవడంతో జంపయ్య బాగానికి అస్తులు మొత్తం పంచగా అసలు మొత్తం 10 లక్షలు అతని కట్టాల్సి ఉంది దింతో అప్పులు ఇచ్చిన వారు జంపయ్య కు అప్పులు కట్టమని వేదించడంతో అతను ఒత్తిడికి లోనై వ్యాపారం లో లాభాలు రాక అప్పులు ఇచ్చిన వారు కుల పెద్దమనుషులకు పిర్యాదు కావడంతో పంచాయితీలు పెట్టడం, పదే పదే వాయిదాలు పట్టడంతో మళ్లీ డబ్బులు కట్టకపోతే పరువు పోతుందని భావించి అతని ఇంట్లో ఎవరు లేని సమయంలో దూలానికి ఉరి వేసుకొని మృతి చెందాడని తెలిపారు.

## కేయూ బయో కెమిస్ట్రీ విభాగపు అధిపతిగా డా.కె.మధుకర్‌రావు

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 1 ప్రభాతవార్త :

కేయూ బయోకెమిస్ట్రీ విభాగపు అధిపతిగా డాక్టర్ కె.మధుకర్‌రావును నియమిస్తూ కేయూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. జువాలజీ విభాగం అధిపతి ప్రొఫెసర్ సమిత నుంచి వేరు చేసి బయో కెమిస్ట్రీ డిపార్ట్మెంట్‌కు సపరేట్‌గా అధిపతిగా అసిస్టెంట్ ప్రొఫెర్ కాంట్రాక్టు అధ్యాపకులు డాక్టర్ కె.మధుకర్‌రావు నియమించారు. డాక్టర్ కె.మధుకర్‌రావు 2007లో కేయూ బయో కెమిస్ట్రీ విభాగంలో అధ్యాపకులుగా విధుల్లో చేరారు. 23అంతర్జాతీయ జాతీయ సదస్సులో పాల్గొన్నారు. 30పరిశోధన పత్రాలు సమర్పించారు. కేయూ హాస్టల్స్ జాయింట్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు.

# ఎమ్మెల్యే ఆదేశించినా ఆగని ఇసుక దందా

## అటవీశాఖ కట్టడాలకు కూడా లోకల్ ఇసుకే

*గూడూరు, మార్చి 1, ప్రభాతవార్త*

మండలంలోని గత కొంతకాలంగా వివాదాస్పదమవుతున్న లోకల్ ఇసుక అక్రమ రవాణా వ్యవహారం ఇంకా కొనసాగుతూనే ఉంది. మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్ మండలంలో ఇసుకదందాను వెంటనే నిలిపివేయాలని స్వయంగా అటవీ, రెవెన్యూ అధికారులను ఆదేశించినా పరిస్థితి యదాతథంగానే ఉంది. మండలంలోని పలుచోట్ల వాగుల నుండి ట్రాక్టర్ల ద్వారా ఇసుకను అక్రమంగా తరలిస్తూ అమ్ముకుంటున్నారు. మండలంలో ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని కేసులు చేసిన వ్యవహారం కొంత వివాదాస్పదమైన నేపథ్యంలో ఎమ్మెల్యే దీనిపై సీరియస్‌గా స్పందించారు. ఈ క్రమంలో జనవరి 31న మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సభలో ఇసుక దందా వ్యవహారంపై అటవీ, రెవెన్యూ అధికారులను ఆయన ప్రశ్నించారు. ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసే వ్యవహారంలో అధికారులు పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని, ఒకొ క్కరి విషయంలో ఒకోం కంగా వ్యవహరిస్తున్నా రనిఆక్షేపించిన ఎమె ్మల్యే మండల సభలో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ క్రమంలో మండలంలో ఇసుక దందాకు వెంటనే చెక్ పెట్టాలని, అటవీ, అటవీయేతర ప్రాంతా లలోని వాగులు, వర్రెల నుండి ఇసుక అక్రమంగా తరలించకుండా చర్యలు తీసుకోవాలని ఆరోజు సభలో ఉన్న అప్పటి తహసిల్దార్ అశోక కుమార్‌ను, అటవీశాఖ పక్షాన సభకు హాజరైన డిఆర్ఓ శ్రీనివాసన్‌ను ఎమ్మెల్యే ఆదేశించారు. ఇది జరిగి నెలరోజులు దాటినా ఎమ్మెల్యే ఆదేశాలు అమలుకు నోచుకోలేదు. అటవీ ప్రాంతంలోని వాగుల నుండి, పాకాల వాగు నుండి ఇప్పటికీ ఇసుక తోడి అమ్ముకుంటున్న విషయం బహిరంగ రహస్యమే. పలు నిర్మాణాల కొరకే కాకుండా ప్రభుత్వ డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాల పేరుతో కూడా లోకల్ ఇసుకను తరలిస్తున్నట్లు చెప్పుకుంటున్నారు. మొత్తానికి ఇసుక దందాను అడ్డుకోవడంలో అటు రెవెన్యూ, ఇటు అటవీ అధికారులు ధృష్టి సారించినట్లుగా కనిపించని పరిస్థితి నెలకొని ఉందని పలువురు ఆరోపిస్తున్నారు.

అటవీభవనానికే లోకల్ ఇసుక....

స్థానిక అటవీశాఖ కార్యాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న ఓ కట్టడానికి అటవీ అధికారుల సాక్షిగా లోకల్ ఇసుకనే వాడుతున్నారు. ఇసుక అక్రమ రవాణాను నియంత్రించే శాఖల్లో ఒకటైన అటవీశాఖ వారి కార్యాలయ ప్రాంగణంలోనే లోకల్ ఇసుకను యధేచ్ఛగా ఉపయోగిస్తున్న తీరు విమర్శలకు దారి తీస్తున్నది. ప్రభుత్వ నిధులతో టెండర్ ప్రాతిపదికన నిర్మిస్తున్న భవనానికి నిబంధనలకు విరుద్దంగా స్థానికంగా వాగుల నుండి తరలించిన ఇసుకను ఉపయోగించడమేమిటంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. కార్యాలయ ప్రాంగణంలో కొద్ది రోజుల క్రితం నూతనంగా ఓ భవన నిర్మాణం చేపట్టారు. ప్రస్తుతం శ్లాబ్ లెవల్ వరకు వచ్చిన ఈ నిర్మాణానికి గోదావరి ఇసుక కాకుండా స్థానికంగా లభించే ఇసుకనే ఎందుకు వాడుతున్నారన్నది ప్రశ్నార్థకంగా మారింది.

# పొనుగోడు గ్రామాన్ని కూడా దత్తత తీసుకుంటా

*గూడూరు, మార్చి 1, ప్రభాతవార్త*



మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన పాఠశాలనే కాకుండా గ్రామాన్ని కూడా దత్తతకు తీసుకుంటానని న్యూ ఢిల్లీలో సివిల్స్ కోచింగ్ కేంద్రాలను నిర్వహిస్తున్న విద్యావేత్త, పొనుగోడుకు చెందిన కోరె వెంకన్న వెల్లడించారు. పొనుగోడు పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామంలో ప్రాథమిక పాఠశాల స్థాయిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకొని గత కొన్ని సంవత్సరాలుగా తన స్వంత డబ్బు వెచ్చించి దాని అభివృద్ధికి కృషి చేయడం జరిగిందని, ప్రస్తుతం ఈ పాఠశాలను హైస్కూల్ స్థాయికి తేవడం జరిగిందన్నారు. కాగా ఈ విద్యాసంవత్సరం ఆరంభంలో చోటు చేసుకున్న కొన్ని అవాంతరాల నేపథ్యంలో పాఠశాల నిర్వహణ కొంత గాడీ తప్పినట్లయిందని, వచ్చే విద్యా సంవత్సరం నుండి తిరిగి పూర్తి స్థాయిలో తాను ధృష్టి సారించి మరింత అభివృద్ధి పరచే దిశగా కృషి చేస్తానన్నారు. పాఠశాల అభివృద్ధి కొరకు తాను కృషి చేస్తున్నా అధికారుల సహకారం ఉండడం లేదని, అవసరమైన ప్రోత్సాహం అందించడం లేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేసారు. ప్రభుత్వ పాఠశాలలను పూర్వ విద్యార్థులు దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలని ఒకవైపు ప్రభుత్వాలు పిలుపునిస్తున్న క్రమంలో అందుకు ముందుకొచ్చిన తమలాంటి వారికి అధికారులు మాత్రం సహకరించే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ఇంతకుముందు ఇక్కడ హెచ్ఎంగా పని చేసిన ఉపాధ్యాయుడిని అధికారులు వేరే మండలానికి డిప్యుటేషన్‌పై పంపించి నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు అతను ఇక్కడ చార్జీ అప్పగించలేదని, దీనిపై అధికారులు కూడా ఏమాత్రం స్పందించడం లేదని ఆరోపించారు. పాఠశాలకు చెందిన కొన్ని ఆర్థిక పరమైన అంశాలకు సంబంధించిన లెక్కలు కూడా చెప్పలేదన్నారు. ఆయనే తిరిగి ఈ పాఠశాలకు వచ్చే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తున్నదని, గ్రామస్తులు అందుకు సిద్దంగా లేరన్నారు. పాఠశాల నిర్వహణ తీరును దెబ్బతీసే విధంగా వ్యవహరించే ఉపాధ్యాయులు తమకు అవసరం లేదని, వచ్చే విద్యాసంవత్సరం నుండి పాఠశాల పురోగతికి అవసరమైన అన్ని చర్యలు చేపడతామన్నారు. అదేవిధంగా గ్రామాన్ని కూడా దత్తత తీసుకొని అభివృద్ధికి కృషి చేస్తామని, గ్రామాభివృద్ధికి, పాఠశాల అభివృద్ధికి అనుకూలమైన సర్పంచ్‌ను కూడా ఏర్పాటు చేసుకునే విధంగా ప్లాన్ చేసుకుంటామని కోరె వెంకన్న వెల్లడించారు. ఈ సమావేశంలో ఎస్ఎంసి చైర్మన్ కత్తి వెంకన్న, కోరె రాంబాబు పాల్గొన్నారు

# నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

*గంగారం, మార్చి 1, ప్రభాతవార్త*



నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందజేయడమే లక్ష్యంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని రాష్ట్ర పంచాయత్‌రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క) అన్నారు. గంగారం మండలంలో శుక్రవారం మంత్రి సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలను సస్యశ్యామలం చేసేందుకు చెరువుల అభివృద్ధి పనులు, చెక్‌డ్యాంల నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. కొత్తగా ప్రారంభిస్తున్న పనులు ఎన్నికల కోడ్ వచ్చేలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. మందుగా మండలంలోని మడగూడఆలయ అభివృద్ధి పనుల కొరకు రూ.5 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా గంగారం మండల కేంద్రంలో రూ.2.70 కోట్ల వ్యయంతో నిర్మించిన కస్తూర్బా బాలికల విద్యాలయ భవనానికి మంత్రి ప్రారంభోత్సవం చేసారు. మండలంలోని బావురుగొండలో గృహజ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామానికి చెందిన లబ్దిదారుడు ఈసం నర్సయ్యకు జిరో బిల్‌ను స్వయంగా అందజేసారు. ఈ సందర్భంగా గ్రామంలో తమ శాఖ పూర్తి చేసిన పనుల ప్రగతిని విద్యుత్ అధికారులు మంత్రికి వివరించారు. రూ.35 లక్షలతో చేపట్టిన గంగమ్మగుంపు రహదారి నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేసారు. మండలంలోని చింతగూడెం నుండి జంగాలపల్లి వరకు ఎస్డీఎఫ్ నిధులు రూ.2.40 కోట్లతో చేపట్టి రోడ్డుతో కూడిన వంతెన నిర్మాణానికి కూడా మంత్రి శంకుస్థాపన చేసారు. కోమట్లగూడెంలోని కోదండరామాలయాన్ని సందర్శించిన మంత్రి ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయిస్తామన్నారు. మండలంలో కొనసాగిన మంత్రి పర్యటన కార్యక్రమంలో పిఆర్ ఇఇ సురేష్, విద్యుత్ ఎస్ఇ నరేష్, డిప్యూటీ సిఇఓ నర్మద, డిపిఓ హరిప్రసాద్, ఎస్సీ కార్పోరేషన్ ఇడి బాలరాజు, తహసిల్దార్ రాము, ఎంపిడిఓ ప్రభాకర్, ఎంపిపి సువర్ణపాక సరోజనజగ్గారావు, జెడ్పీటీసి ఈసం రమ, వైస్‌ఎంపిపి మూడిగ వీరభద్రపోతయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు, కోదండరామాలయకమిటీ చైర్మన్ సైప సురేష్, ప్రతాపని శ్రీకాంత్, పార్టీనాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




# ఎస్ఎస్‌సి విద్యార్థుల ప్రీ ఫైనల్ సందడి

*గూడూరు, మార్చి 1, ప్రభాతవార్త*



ఈనెల 18 నుండి ఎస్ఎస్‌సి వార్షిక పరీక్షలు జరగనున్న నేపథ్యంలో మండలంలోని అన్ని యాజమాన్యాలకు చెందిన పాఠశాలల్లో ఎస్ఎస్‌సి విద్యార్థుల ప్రీఫైనల్ పరీక్షల సందడి నెలకొంది. ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూలు ప్రకారం మండలంలోని ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం నుండి ఎస్ఎస్‌సి ప్రీఫైనల్ పరీక్షలను ప్రారంభించారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి ఈసంవత్సరం ఎస్ఎస్‌సి వార్షిక పరీక్షలకు హాజరు కానున్న మొత్తం 494 మంది విద్యార్థులు శుక్రవారం నుండి ప్రీఫైనల్ పరీక్షలు రాస్తున్నారు. ఇందులో 226 మంది బాలికలు ఉన్నారు. మధ్యాహ్నం 1.45 గంటల నుండి 4.45 వరకు ఈ పరీక్షలు జరగనున్నాయి. అధికారుల ఆదేశాల మేరకు గత సంవత్సరం ఎస్ఎస్‌సి వార్షిక పరీక్షలకు ఉపయోగించకుండా ఉన్న ప్రశ్నాపత్రాల సెట్‌ను ప్రీఫైనల్ పరీక్షలకు వాడుతున్నట్లు హెచ్ఎంలు తెలిపారు.

# అప్పుడు తల్లి..ఇప్పుడు తండ్రి మృతి అనాధలైన ఇద్దరు పిల్లలు

*గూడూరు, మార్చి 1, ప్రభాతవార్త*



కొన్నేళ్ల క్రిందట అనారోగ్యంతో తల్లి మృతి చెందగా తాజాగా తండ్రి కూడా మృతి చెందడంతో వారి ఇద్దరు పిల్లలు అనాథలయ్యారు. తండ్రి దశదిన కర్మలు నిర్వహించడానికి కూడా ఇంట్లో పెద్దవారు లేని పరిస్థితిలో ఆ గ్రామవాసులే వారిని ఆదుకునే దిశగా ఆలోచిస్తున్నారు. ఇది మండలంలోని గాజులగట్టు శివారు పాటిమీదిగూడెంలో నెలకొని ఉన్న దయనీయ సంఘటన. గ్రామానికి చెందిన పెనక శ్రీనుది నిరుపేద ఆదివాసీ కుటుంబం. వారికి శ్రావణ్‌కుమార్, శశికుమార్ అనే ఇద్దరు పిల్లఉ ఉన్నారు. కొన్నేళ్ల క్రితమే శ్రీను భార్య మృతి చెందగా శ్రీను కూడా రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో ఇద్దరు పిల్లలు తల్లిదండ్రులకు దూరమై ఒంటరిగా మిగిలిపోయారు. ముందుముందు వారి చదువులకు, జీవనానికి కూడా ఎలా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. వీరి దైన్యస్థితిని చూసి ముందుకొచ్చిన గ్రామానికి చెందిన యువకుడు సురేష్ ఈ విషయాన్ని సోషల్‌మీడియా ద్వారా ప్రజల ధృష్టికి తెచ్చే ప్రయత్నం చేసాడు. అనాధలుగా మారిన చిన్నారులకు చేయూతనిచ్చేందుకు తమవంతు సాయమందించాలని విజ్ఞప్తి చేసాడు. సాయమందించే వారు 9618802629 నంబరుకు సంప్రదించాలని కోరారు.

# గూడూరు సిఐగా భాధ్యతలు చేపట్టిన బాబురావు

*గూడూరు, మార్చి 1, ప్రభాతవార్త*



గూడూరు నూతన సిఐగా కోట బాబురావు శుక్రవారం సాయంత్రం విధుల్లో చేరారు. మొన్నటి వరకు ఇక్కడ విధులు నిర్వహించిన సిఐ రాజునాయక్ బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో బదిలీపై వచ్చిన బాబురావు సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం భాధ్యతలు చేపట్టారు.

# విద్యార్థులు ప్రణాళిక ప్రకారం చదవాలి

### -జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*




విద్యార్థులు ఇష్టపడి చదవడంతోపాటు ప్రణాళికా ప్రకారం అంశాల ప్రాతిపదికగా చదివినప్పుడే వందశాతం ఉత్తీర్ణత సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా షేక్ అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలో శుక్రవారం కలెక్టర్ పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులతో జూమ్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లాస్థాయిలో ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఎంచుకొని ప్రణాళిక ప్రకారం చదివి రాష్ట్రస్థాయిలో పదవ తరగతి ఫలితాల్లో జిల్లా ప్రథమస్థానంలో ఉండేలా వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రతీ పాఠశాల ప్రణాళికాయుతంగా కృషి చేయాలని ఆయన ఉద్బోధించారు. అనంతరం డీఈవో కె.రాము మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తు స్లిప్‌టెస్ట్‌లు నిర్వహించడం ఎప్పటికప్పుడు విద్యార్థుల ప్రతిభను మదింపు చేసుకొని ఉత్తమ ఫలితాల సాధనకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులకు భయంలేకుండా పరీక్షలు రాసే విధానంలో మెలకువలను గురించి నరసింహమూర్తి విషయాన్ని పలు మనోవిజ్ఞాన శాస్త్రం, వివిధ విషయాలకు సంబంధించిన విషయ నిపుణులు ఆయా పాఠ్యాంశాలలో పరీక్షల నిర్వహణకు ఉత్తమ పలితాల సాధనకు కావాల్సిన మెలకువలను వివరంగా తెలిపారు. కార్యక్రమంలో డీసీఈబీ కార్యదర్శి చంద్రబాను, సెక్టోరల్ అధికారి శ్రీనివాస్, రవికుమార్, మెరుగు రామరాజు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

*మొదటి పేజి తరువాయి :*

సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర సీఎం ఆధ్వర్యంలో అభయహస్తం గ్యారంటీల ఒక్కొక్కటిగా అమలుచేస్తూ వస్తుంది. అందులో భాగంగా శుక్రవారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 19డివిజన్ భగత్‌సింగ్ నగర్‌లో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులతో కలిసి కొండ సురేఖ మహాలక్ష్మి పథకం గృహజ్యోతి పథకాలను లాంఛనంగా ప్రారంభించి లబ్ధిదారునికి 200యూనిట్ల జీరో బిల్లును అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత మంగళవారం సీఎం చేతులమీదుగా మంత్రులతో కలిసి రాష్ట్రస్థాయిలో మహాలక్ష్మి పథకం, గృహజ్యోతి పథకాలను ప్రారంభించుకోగా నేడు జిల్లాకేంద్రాల్లో మంత్రులచే ప్రారంభించుకుంటున్నామని అన్నారు. రాష్ట్రంలోని పేదల ఇళ్లలో వెలుగులు నింపాలనే 200యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, అలాగే మహాలక్ష్మి పథకం కింద సబ్సిడీతో రూ.500 సిలిండర్ అందిస్తున్నామని అన్నారు.






గృహజ్యోతి పథకం కింద వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని లక్షా 45వేలమంది, మహాలక్షీనమ పథకం కింద లక్షా 50వేలమందికి లబ్ధి చేకూరుతున్నదని తెలిపారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారికే ఈ పథకాలు వర్తిస్తాయని ఇది నిరంతర ప్రక్రియ అని, దరఖాస్తు చేసుకోని వారు ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన పథకం ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అధికారంలోకి వచ్చిన 48గంటల్లోనే రెండు హామీలైన 10లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అమలుచేశ్రామని మంత్రి ఈసందర్భంగా గుర్తుచేశారు. నూటికి నూరుశాతం అన్ని హామీలను అమలుచేస్తామని సురేఖ స్పష్టంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిబద్దతతో ఉందని, ఎట్టి పరిస్థితుల్లో ఆరుగ్యారంటీలను అమలు చేస్తామన్నారు. రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచేలా పాలన చేస్తామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌పీడీసీఎల్ డైరెక్టర్ మోహన్‌దాస్, ఎస్ఈ మధుసూదన్, జిల్లా పౌరసరఫరా, విద్యుత్, రెవెన్యూ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### -జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

*కలెక్టరేట్(మట్టేవాడ), మార్చి 1 ప్రభాతవార్త :*



జిల్లాలో ఈనెల 3,4,5తేదీల్లో నిర్వహించనున్న పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో పల్స్‌పోలియో నిర్వహణపై సమావేశం నిర్వహించారు. జిల్లాస్థాయిలోని 2,15,662 గృహాలలో 75,277మంది 0-5 సంవత్సరాల పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలను అందించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 14ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, 118ఆరోగ్య ఉపకేంద్రాలు, 2,15,662 నివాస గృహాలు, 25ట్రాన్సిట్ పాయింట్లు, 176హైరిస్ కేంద్రాలు, 523 పోలియో బూత్‌కేంద్రాలు, 1046టీమ్‌ల ద్వారా 53రూట్లలో 2332 వ్యాక్సినేటర్ల ద్వారా జిల్లాలో 75,227మంది 0-5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేయాలని అధికారులను ఆదేశించారు. ఈనెల 3వ తేదీ ఆదివారం పోలియో బూత్‌కేంద్రాల్లో, 4, 5తేదీల్లో మిగిలిన పిల్లలందరికి ఇంటింటికి తిరిగి చుక్కలు వేయాలని సూచించారు. అధిక ప్రమాదకర ప్రాంతాలను కవర్ చేయడానికి 24మొబైల్ టీంలను ఏర్పాటు చేయడ ౦మైనదని తెలిపారు. అదేవిధంగా రైల్వేస్టేషన్లు, బస్టాండ్‌లో మార్కెట్లలో 13ట్రాన్సిట్ బూతులను ఏర్పాటు చేసి



ప్రయాణంలో ఉన్న పిల్లలను ఇమ్యునైజ్ చేయడానికి చర్యలు గైకొన్నట్లు తెలిపారు. విద్యుత్‌శాఖ వారు ఈరోజు నుంచి 5వ తేదీ వరకు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల పరిధిలో పవర్‌కటింగ్స్ లేకుండా చూడాలని ఆదేశించారు. రవాణ శాఖ వారు బస్టాండ్ రైల్వేస్టేషన్‌లలో పల్స్‌పోలియో కార్యక్రమంపై అనౌన్స్‌మెంట్ ప్రతి పది నిముషాలకు ఒకసారి చేయించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో ఎక్కడైతే పోలియో బూతులు ఉంటాయో ఆదివారం తెరిచే ఉంచి వైద్య ఆరోగ్యశాఖ వారికి సహకరించాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.ప్రకాష్, డిప్యూటీ డీఎంహెచ్ఓ డా.గోపాలరావు, జడ్పీసీఈవో రాంరెడ్డి, డీఆర్డ్‌వో కౌసల్యాదేవి, డీడబ్ల్యు శారద, మెప్మా రేణుక, ఆర్‌టీసీ డిపో మేనేజర్ లక్ష్మి, మున్సిపాలిటీల కమిషనర్లు విద్యుత్‌శాఖ, డిప్యూటీ డెమో అనిల్‌కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఏఎన్‌ఎంలకు ఓరియంటేషన్ శిక్షణ తరగతులు

*మహబూబాబాద్,మార్చి1,ప్రభాతవార్త*



మహబూబాబాద్ డివిజన్ పరిధిలోని 11ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న ఏఎన్‌ఎంలకు స్థానిక ఐఎంఏ హాలులో హెల్త్ మేనేజ్‌మెంట్, హెల్త్ ఇండికేటర్స్‌పై ఓరియంటేషన్ శిక్షణ తరగతులు నిర్వహించారు. శుక్రవారం జిల్లా వైద్యాధికారి అంబరీష ఈ శిక్షణ తరగతులను ప్రారంభించి మాట్లాడుతూ ప్రతిరోజు చేసే కార్యక్రమాలను ఆన్‌లైన్‌లో పొందు పర్చాలన్నారు. ముఖ్యంగా వ్యాది నిరోదక టీకాల కార్యక్రమం, గర్భిణీ స్త్రీల నమోదు, బాలింత సంరక్షణ చర్యలు, హెచ్ఐవి కేసులు, టీబి కేసులు, లెప్రసి కేసులు, అసంక్రమిత వ్యాదులైన బిపి, షుగర్, క్యాన్సర్ కేసులను హెచ్ఎంసి పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొగ్రాం ఆఫీసర్ డాక్టర్ బిందుశ్రీ, ఇంచార్జ్ డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ కృష్ణార్జునరావు, డిప్యూటి డెమో కొప్పు ప్రసాద్, డిపిఎంఓ రవీందర్‌రావు, సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, డిపిఎం స్వప్న మాధురి, ఐసిటిసి రమేష్, డిడియం సౌమిత్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## జంక్షన్‌లు, పార్కుల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి

*మొదటి పేజి తరువాయి :*



జంక్షన్‌లు, పార్కుల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని వరంగల్‌జిల్లా కలెక్టర్, బల్దియా ఇన్‌చార్జి కమిషనర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం వరంగల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో బల్దియా, కుడా ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జీహెచ్ఎంసీ డీసీఎఫ్ కృష్ణతో కలిసి పాల్గొని మహా నగర వ్యాప్తంగా పచ్చదనం సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఇన్‌చార్జి కమిషనర్ మాట్లాడుతూ నగరంలో 9జంక్షన్‌లను 2పార్కుల పునరుద్ధరణతోపాటు నగరంలో పచ్చదనం పెంచ డానికి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఇందుకు సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేయాలని, ప్రభుత్వం హన్మకొండ బాలసముద్రంలోగల పార్కును అభివృద్ధిచేసి చిల్డ్రన్ పార్క్‌గా తీర్చిదిద్దడంతో పాటు వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి యందు సందర్శకుల ఆహ్లాద వాతావరణం కల్పించుటకు గ్రీనరీ ఏర్పాటు చేయా లన్నారు. నగరంలో రోడ్డుకు ఇరువైపులా సెంట్రల్ మిడియన్‌లలో మొక్కలు నాటడంతో పాటు జంక్షన్‌లలో థీమ్డ్ బేస్ నిర్మాణాల ఏర్పాటు చేసి నగర సుందరీ కరణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కూడా సీపీఓ అజిత్‌రెడ్డి బల్దియా ఎస్ఈ ప్రవీణచంద్ర, హెచ్ఓ రమేష్, ఈఈలు రాజయ్య, శ్రీనివాస్‌కూడా ఈఈ భీమ్‌రావు తోపాటు స్మార్ట్‌సిటి ప్రతినిధి ఆనంద్ ఓలేటీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

*వెంకటాపూర్, మార్చి 1, ప్రభాతవార్త :*

జడ్పీహెచ్ఎస్ పాలంపేట పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ ఆధ్వర్యంలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఒకరోజు పాఠశాలను ఎంతో సమర్ధవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. ప్రభాకర్, ఉపాధ్యాయులు అభినందించారు.